


www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 29 డిసెంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 283 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## కాలయాపనకే దరఖాస్తుల స్వీకరణ

బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి



• 2లో

# ప్రజాపాలన సభలు షురూ..



హైదరాబాద్, డిసెంబర్ 28 (అక్షరం న్యూస్)

ప్రజాపాలన గ్రామ, పట్టణ సభలు ప్రారంభమయ్యాయి. మహాలక్ష్మి, రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, చేయూత పథకాల ద్వారా ప్రయోజనం పొందేందుకు ప్రభుత్వం జారీ చేసిన ఒకే నమూనా ఫారంలో ప్రజలు దరఖాస్తు చేసుకోగా, రేషన్ కార్డులు లేనటువంటి వాళ్లు ఒక తెల్ల కాగితంపై దరఖాస్తు చేసుకున్నారు. గ్రామాలు, పట్టణాల్లో నివాసం ఉంటున్న వాళ్లే గాకుండా, ఉపాధి కోసం వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిన వాళ్లు సైతం గ్రామాలకు వచ్చి దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు ఫారాలు గ్రామసభలకు వచ్చిన అధికారులు తమ వెంటనే తీసుకవచ్చారు. అప్పటికప్పుడే వాటిని పంపిణీ చేశారు. ఒక గంటసేపటికే దరఖాస్తులను ప్రజలు తీసుకవెళ్లారు. కానీ ప్రభుత్వం ముద్రించి ఆయాగ్రామాలు, పట్టణాలకు పంపించిన దరఖాస్తులు ఏమాత్రం సరిపోలేదు. చాలామంది జిరాక్స్ సెంటర్లలో దరఖాస్తులను కొనుగోలు చేశారు. ఇదే అదనుగా భావించిన జిరాక్స్ కేంద్రాల నిర్వాహకులు దరఖాస్తు ఫారాలను 10 నుంచి 30 రూపాయలకు విక్రయించడం గమనార్హం.

**దరఖాస్తులపై అనుమానాలు..**

ఒకే దరఖాస్తు ఫారంపై ఐదు గ్యారంటీ పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు వివరాలు నమోదు చేయాలని ప్రభుత్వం పేర్కొన్నప్పటికీ, మంజూరు ఎలా చేస్తారనే అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఈ దరఖాస్తులను ఎలా పరిశీలిస్తారు, ఎలా ఆ పథకాలను అమలుచేస్తారనే విషయమై ప్రజల్లో అనుమానాలు మొదలయ్యాయి. గృహలక్ష్మి పథకానికి సంబంధించి ఒక ఇంటిలో రెండు కరెంట్ మీటర్లు ఉంటే

మిగతా 2లో..



తమిళ నటుడు, డీఎండీకే అధినేత విజయకాంత్

# కన్నుమూత



చెన్నై: తమిళ నటుడు, డీఎండీకే అధినేత కెప్టెన్ విజయకాంత్ కన్నుమూశారు. శ్వాస సంబంధిత సమస్యతో చెన్నైలోని మియోట్ దవాఖానలో చేరారు. పరీక్షల్లో ఆయనకు కొవిడ్ నిర్ధారణ అయింది. ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడుతుండటంతో వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించినప్పటికీ లాభం లేకుండా పోయింది. పరిస్థితి విషమించడంతో విజయకాంత్ తుదిశ్వాస విడిచారు. ఈ మేరకు తమిళనాడు ఆరోగ్య శాఖ కార్యదర్శి ప్రకటించారు. 71 ఏండ్ల విజయకాంత్ ఏడాది కాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. గత నెల 18న జలుబు, దగ్గు, గొంతునొప్పి వంటి సమస్యలతో చెన్నైలోని మియోట్ దవాఖానలో చేరారు. చికిత్స అనంతరం కోలుకుని డిసెంబర్ 11న ఇంటికి చేరుకున్నారు. అయితే అప్పుడే ఆయన మరణించారనే వార్తలు నెట్టింట షికారు చేశాయి. అయితే ఆ వదంతులను ఆయన సతీమణి ప్రేమలత కొట్టిపారేశారు. అయితే రెండు వారాలు గడువకముందే ఆయన కొవిడ్ బారినపడటం, మరోసారి శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తడంతో గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు. తమిళ సినీ పరిశ్రమలో తనదైన ముద్ర వేసిన విజయకాంత్.. ఆ తర్వాత ఆయన రాజకీయాల్లో సైతం అడుగుపెట్టారు. 2005లో డీఎండీకే పార్టీని స్థాపించారు.

## విభేదాలు పక్కనపెట్టి పనిచేయండి

బీజేపీ సీనియర్లకు అమిత్ షా క్లాస్

35% ఓట్లు, 10 ఎంపీ స్థానాలు గెలవాలని టార్గెట్



• 2లో

## చలాన్ల రాయితీకి సూపర్ రెస్పాన్స్..

రెండు రోజుల్లో భారీ ఆదాయం



• 2లో

## పీజేఆర్‌కు కేటీఆర్ నివాళి



• 2లో

## నరేంద్ర మోదీ అనే మెడిసిన్‌కు ‘ఎక్స్‌పైరీ డేట్’ అయిపోయింది

### సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 28 (అక్షరం న్యూస్)

ప్రతి మెడిసిన్‌కు ఒక ఎక్స్‌పైరీ డేట్ ఉంటుందని, ఇప్పుడు నరేంద్రమోదీ అనే మెడిసిన్‌కు కూడా ఎక్స్‌పైరీ డేట్ అయిపోయిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాబోయే రోజుల్లో మోదీ అనే మెడిసిన్ దేశంలో పని చేయదని పేర్కొన్నారు. ఈసారి ఎర్రకోటపై కాంగ్రెస్ మూడు రంగాల జెండా ఎగరడం ఖాయమని.. దీనిని మోదీ కూడా ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నాగపూర్‌లో నిర్వహించిన సభలో రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇదివరకే చేపట్టిన భారత్ జోడో యాత్ర గురించి రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ దాకా రాహుల్ భారత్ జోడో యాత్ర చేశారని, 150 రోజుల వరకు సాగిన ఈ యాత్రలో ఆయన 4 వేలకు పైగా కిలోమీటర్లు నడిచారని అన్నారు. భారత్ జోడో యాత్ర స్ఫూర్తితోనే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని.. కర్ణాటక తర్వాత జోడో యాత్ర తెలంగాణలో ప్రవేశించిందని, తెలంగాణలోనూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. తెలంగాణ నుంచి ఈ జోడో యాత్ర మహారాష్ట్రలో ప్రవేశించిందని, కాబట్టి, ఈసారి అక్కడ కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం తథ్యమని నమ్మకం వ్యక్తం చేశారు. ఇప్పుడు రాహుల్ గాంధీ ‘భారత్ న్యాయ యాత్ర’ను మణిపూర్ నుంచి మహారాష్ట్ర వరకు చేపట్టనున్నారని.. ఈ దెబ్బకు కేంద్రంలో కాంగ్రెస్ రావడం పక్కా అని రేవంత్ రెడ్డి చెప్పారు. బీజేపీ చెప్పే డబుల్ ఇంజన్ సర్కార్ అంటే.. ఆదానీ, ప్రధాని అని ఆయన అభివర్ణించారు. లోక్‌సభలో రాహుల్ గొంతు విప్పడంతో ఆదానీ ఇంజన్ ఆగిపోయి షెడ్‌కు వెళ్లిందని తూర్పారపట్టారు. ఇప్పుడు భారత్ న్యాయ యాత్రతో ప్రధాని ఇంజన్ ఆగిపోవడం ఖాయమని, దాన్ని షెడ్డుకు పంపడం తథ్యమని అన్నారు. దేశంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చి దేశాన్ని కాపాడుకుందామని.. ఇందుకోసం కాంగ్రెస్ శ్రేణులంతా పని చేయాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.



## విస్తృతంగా కరోనా టెస్టులు..

అన్ని జిల్లాలకు పెద్ద ఎత్తున టెస్టు కిట్ల పంపిణీ

హైదరాబాద్, డిసెంబర్ 28 (అక్షరం న్యూస్)

కరోనా జేఎన్.1 వేరియంట్ వేగంగా వ్యాప్తి చెందుతుండడంతో వైద్య, ఆరోగ్యశాఖ అప్రత్తమైంది. మరోమారు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున కరోనా టెస్టులను నిర్వహించేందుకు సిద్ధమైంది. ప్రతీ రోజూ పెద్ద సంఖ్యలో ర్యాపిడ్ యాంటీజెన్ టెస్టులు నిర్వహించాలని క్షేత్రస్థాయి అధికారులకు నిర్దేశించింది. పల్లె, బస్తీ దవాఖానాలతోపాటు పీహెచ్‌సీలు, సీహెచ్‌సీల పరిధిలోని ప్రజలకు ర్యాపిడ్ యాంటిజెన్, ఆర్టీపీసీఆర్ టెస్టులు చేయాలని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఉన్నతాధికారులను ఆదేశించారు. ఇటీవల

మిగతా 2లో..



# విస్తృతంగా కరోనా టెస్టులు..

ఉస్మానియాలో ఇతర అనారోగ్య సమస్యలతో చేరి పరిస్థితి విషయమించి మృతిచెందిన ఇద్దరికి సాధారణ పరీక్షల్లో కరోనా సోకినట్టు తేలింది. తాజాగా మరో మహిళతోపాటు ఇద్దరు పీజీ మెడికలో ఉస్మానియాలో కరోనాతో చేరారు. గాంధీలోనూ కరోనా పేషెంట్ల సంఖ్య పెరుగుతోంది. మరోవైపు న్యూమోనియాతో నీలోఫర్‌లో చేరిన ఓ చిన్నారికి బుధవారం కరోనా నిర్ధారణ అయింది. భూపాలపల్లి , సంగారెడ్డి జిల్లాల్లో కరోనా కేసులు పెద్ద సంఖ్యలో నమోదవుతున్నాయి. సంగారెడ్డిలో ఒకే ఇంట్లో అయిదుగురికి కరోనా సోకిన విషయం తెలిసిందే.మరోవైపు ప్రతీ రోజూ రెండెంకల సంఖ్యలో కొత్త కరోనా కేసులు నమోదవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు విస్తృతంగా కోరోనా యాంటిజెన్ టెస్టులు చేయాలని వైద్య, ఆరోగ్యశాఖ నిర్ణయించింది. మంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా ఆసుపత్రులకు కరోనా టెస్టింగ్ కిట్లను పంపారు. కరోనా మొదటి, రెండో వేవ్‌లలో ప్రతీ రోజూ లక్ష దాకా కరోనా టెస్టులు చేసేవారు. ప్రస్తుతం రోజూ లక్ష దాకా కాకపోయినా లక్షణాలు బహిర్గతమైన వారందరికీ టెస్టులు చేయాలని వైద్య, ఆరోగ్యశాఖ నిర్ణయించింది.

జాగ్రత్తలు పాటిస్తే ఆందోళనకర పరిస్థితులు రావు.. ప్రజారోగ్యశాఖ

కరోనా జేఎన్.1 వేరియంట్‌తో ఆందోళన అవసరం లేదు. అయితే తగిన కరోనా జాగ్రత్తలు మాత్రం తప్పక తీసుకోవాలి. ముఖ్యంగా యువత, కుటుంబ పోషణ కోసం ఉద్యోగాలు చేసే వారు కరోనా జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి. ఇటీవల అసింప్టమాటిక్ కరోనా కేసుల సంఖ్య కూడా పెరుగుతోంది. యువతకు సోకిన వైరస్ వారికి పెద్దగా హాని కలిగించకపోయినా వారి ద్వారా ఇంట్లోని చిన్నారులు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులకు సోకి ప్రాణాంతకంగా మారుతోంది. జ్వరం, దగ్గు, జలుబు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే నిర్ధారణా పరీక్షలు చేయించుకోవాలి. పాజిటివ్‌గా తేలితే ఇంటికే పరిమితం కావాలి.

కరోనాకు సొంత వైద్యం వద్దు..

కరోనాకు కొంత మంది సొంత వైద్యం చేసుకుంటున్నారు. సొంత వైద్యం మంచి పద్ధతి కాదు. కరోనా లక్షణాలైన జలుబు, దగ్గు, జ్వరం, ఒల్లు నొప్పులు కనిపిస్తే వెంటనే ఆర్టీపీసీఆర్ పరీక్షలు చేయించుకోవాలి. గాంధీలో ఎనిమిది మంది కరోనా పేషెంట్లు ఉన్నారు. అందరి ఆరోగ్యం నిలకడగానే ఉంది.

# వీకసిత్ సంకల్ప యాత్ర ను పరిశీలించిన జాతీయ ఆరోగ్య శాఖ డిప్యూటీ కమీషనర్ సుశీల్ విమల్





రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-28(అక్షరం న్యూస్)

రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరుగుతున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కార్యక్రమ నిర్వహణ పర్యవేక్షణకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ నుంచి జాతీయ ఆరోగ్య మిషన్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ సుశీల్ విమల్ , జాతీయ అర్బన్ హెల్త్ మిషన్ కన్సల్టెంట్ డాక్టర్ దివ్యాంషి , రాష్ట్ర అర్బన్ హెల్త్ మిషన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రంజిత్ లు జిల్లా సందర్శనలో భాగంగా వారు ముస్తాబాద్ మండలం లోని ఆవునూరు గ్రామం, నందు జరుగుతున్న వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమాన్ని వారు పర్యవేక్షించి గ్రామా ప్రజలతో కాసేపు ముచ్చటించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఈ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడానికి గల కారణాన్ని తెలుపుతూ దాని యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. ప్రజలు మరియు అధికారులకు మధ్యలో ఉండే సమాచార లోపం మరియు అవగాహన లోపం ఈ కార్యక్రమం ద్వారా తొలగి అర్హులైన ప్రతి ఒక్క ప్రజలకు సంక్షేమ మరియు లబ్ధి చేకూరే పథకాలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. వారిని గ్రామ సర్పంచ్ శాలువల తో సన్మానించారు అనంతరం.సంకల్ప యాత్ర క్యాలెండర్ ను అవిస్కరించారు

అలాగే వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా నిర్వహించే హెల్త్ క్యాంప్ సందర్శించి ప్రజలకు ఏ విధమైన పరీక్షలు మరియు హెల్త్ స్క్రీనింగ్ చేస్తున్నారు తెలుసుకొని అక్కడికి విచ్చేసిన ప్రజలందరికీ జనరల్ పరీక్షలు చేసి కావాల్సిన మందులు ఇవ్వాల్సిందిగా సూచించారు. అలాగే కమ్యూనిటీ స్క్రీనింగ్ లో భాగంగా అక్కడికి విచ్చేసిన వారిలో 30 సంవత్సరాలు నిండిన వారిని గుర్తించి వారికి అసంక్రమిత వ్యాధుల గురించి అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరికి హైపర్ టెన్షన్ మరియు డయాబెటిస్ పరీక్షలు చేసి అసంక్రమిత వ్యాధుల ముప్పు ఉన్న వారిని గుర్తించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రిఫర్ చేసి అక్కడ వారికి వ్యాధి నిర్ధారణ అయితే హైపర్ టెన్షన్ మరియు డయాబెటిస్ కి సంబంధించిన మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ఇచ్చి ప్రతి నెల వారి యొక్క ఆరోగ్య స్థితిగతులను పర్యవేక్షించాలని ఏఎన్ఎమ్స్ మరియు ఆశా కార్యకర్తలకు సూచించారు. అంతేకాక కమ్యూనిటీలో వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి అందులో తరచుగా దగ్గు తెమడ శక్తి లేకపోవడం ఆకలి లేకపోవడం బలహీనపడటం వంటి లక్షణాలను గుర్తించి వారికి క్షయపరీక్షకు సంబంధించిన పరీక్ష కొరకు తెమల శాంపిల్స్ సేకరించి పరీక్ష కేంద్రాలకు తరలించేలా ఆదేశాలు ఇచ్చారు. క్షయ వ్యాధి అంతమే లక్ష్యంగా పనిచేయాలని ఈ సందర్భంగా వారు సూచించారు.

అక్కడే ఉన్న ప్రజలతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన కార్యక్రమం కింద అరుపులైన ప్రతి ఒక్కరు వారి యొక్క పేర్లు నమోదు చేసుకుని ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన కార్డు పొందాలని దానిద్వారా ఉచిత ఆరోగ్య బీమా సౌకర్యం పొందవచ్చు అని తెలిపారు.

ఈ సందర్భంగా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ జాతీయ అర్బన్ ఆరోగ్య మిషన్ డిప్యూటీ కమిషనర్ హెూదాలో తాను ఢిల్లీ నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లా కి రావడం ఎంతో ఆనందదాయకంగా ఉందని ఇక్కడ యాత్ర సాగుతున్న తీరు సంతృప్తికరంగా ఉండటంతో పాటు మిగిలిన రాష్ట్రాల కన్నా ఈ యాత్రను చాలా మెరుగుగా నిర్వహిస్తున్నామని అందుకు పాటుపడుతున్న ప్రతి ఒక్క అధికారికి తన అభినందనలు తెలుపుతూ సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సర్పంచ్ బద్ది కల్యాణి బాను,ఎంపీటీసీ సౌళ్ళ లలిత వారి తనయుడు క్రాంతి , పోతుగల్ వైద్యులు గీతాంజలి,కార్తిక్,ప్రసాద్,ఏ ఎం ఎం లు రాజశ్రీ,నిర్మల,ఆశావర్కర్లు, రమ్య వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఇతరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా అయ్యప్ప మహా పడిపూజ



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-28(అక్షరం న్యూస్)**

స్వామి యే శరణం అయ్యప్పా.. శరణం శరణం అయ్యప్పా.. స్వామి శరణం అయ్యప్పా' అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో ముస్తాబాద్ మండల కేంద్రం లోని శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప ఆలయం మార్మోగింది. శ్రీ అయ్యప్పస్వామి మహాపడి పూజ మహెూత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది. రాజు గురుస్వామి నేతృత్వంలో జరిగిన పూజా కార్యక్రమంలో సుమారు వందల మంది అయ్యప్ప స్వాములు పాల్గొని అయ్యప్ప నామ స్మరణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు.

ఈ సందర్భంగా స్వామివారికి ఉత్సవ విగ్రహనికి పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం మండల పూజ విశిష్టతను తెలిపారు. స్వాములు ఆలపించిన భక్తి గీతాలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం పదునెట్టాంబడిని వెలిగించారు. స్వాముల అయ్యప్ప గీతాలు, భజనలతో ప్రాంగణమంతా భక్తి పారవశ్యం వెల్లివిరిసింది.

: ముస్తాబాద్ మండలం గూడూరు చెందిన చీటి జితేందర్ రావు గురుస్వామి అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టి 18ఏళ్లు పూర్తి కావడంతో ఆ నారికేల స్వామికి రుషితుల్యాపూజ చేశారు . పలువురు మాల దీక్ష స్వాములు అయ్యప్ప పాటలను ఆలపిస్తూ. నృత్యాలు చేశారు. ఆయా గ్రామాల స్వాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.



కేరళలోని శబరిమల లో నిర్వహించినట్టు గానే పదునెట్టాంబడి మహాపూజను కేరళ తాంత్రికం తో బ్రహ్మశ్రీ ఉన్ని కృష్ణన్ నంబూద్రి ఈ క్రతువును చేశారు.వచ్చిన భక్తులకు మధ్యాహ్నం ఎంపీపీ జనగామ శరత్ రావు అన్నదానం చేయగా సాయంత్రం మేజర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ వేముల రవీందర్ గౌడ్ అల్పాహారం అందించారు ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల మండలాల, గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# భద్రాచలంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

## ముఖ్యఅతిథిగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసిన టిపిసిసి ఉపాధ్యక్షులు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /డిసెంబర్ 28/ అక్షరం న్యూస్: అఖిల భారత కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా, భద్రాచలం డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు నిర్వహించడం జరిగింది.ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య కావటం జరిగింది.కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉద్దేశిస్తూ వీరయ్య మాట్లాడుతూ....

1885లో దేశం నలుమూలల నుండి 72 మంది ప్రతినిధులు బొంబాయిలో సమావేశమైనప్పుడు భారత జాతీయ కాంగ్రెస్ స్థాపించబడింది . ప్రముఖ ప్రతినిధులలో దాదాభాయ్ నౌరోజీ ,సురేంద్రనాథ్ బెనర్జీ , బద్రుద్దీన్ త్యాబ్జీ , ఫిరోజ్‌షా మెహతా, బొన్నర్జీ , రామస్వామి, సుబ్రమణ్య ముదలియార్ ఉన్నారు. , మరియు రొమేష్ చుందర్ దత్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ వ్యవస్థాపక సభ్యులలో ఒకరు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పేద ప్రజలకు ఉపయోగకరమైన పథకాలను ప్రవేశపెట్టి అనలేని సేవలు పేద ప్రజలకు అందించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని.....

ఆనాటి నుండి ఈనాటి వరకు కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం నిత్యం శ్రమిస్తూనే ఉందని,దేశ ప్రజల బాగుకోసం ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ లాంటి నేతలు అమరులు అయ్యారని, అలాంటి కాంగ్రెస్ పార్టీలో కొనసాగటం నా పూర్వజన్మ సుకృతం అని. ప్రధాని అయ్యే అవకాశం రెండు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ కి వచ్చినప్పటికీ, పార్టీలోని సీనియార్టీ కి ప్రాధాన్యత ఇచ్చి మన్మోహన్ సింగ్ ని ప్రధానమంత్రిని చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని, నిబద్ధత కలిగిన కాంగ్రెస్ నాయకులను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కూడా వదులుకోదని వారికి సంస్థ స్థానాన్ని కల్పిస్తుందని ఆయన మాట్లాడారు..ఈ ఆవిర్భావ వేడుకలలో బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బలుసు నాగ సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అడబాల వెంకటేశ్వరరావు దొడ్డిపట్ల సత్య లింగం, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గం అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు సుధీర్ యూత్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎడారి ప్రదీప్, పట్టణ ఓబిసి సెల్ అధ్యక్షులు సూరంపూడి రాంప్రసాద్,కాంగ్రెస్ నాయకులు ఎండి జిందా,దొడ్డిపట్ల కోటేష్, ధనకొండ ప్రసన్న, బసవరాజు, కుందనవరపు శ్యామ్,కాపుల శ్రీను, తోకలప్రసాద్, కొత్త శీను,వరుణ్ మహిళా కాంగ్రెస్ నాయకులు పందాల సరిత, ఎస్కే వసీమా, రూపా దేవి తదితరులు పాల్గొన్నారు.



# విభేదాలు పక్కనపెట్టి పనిచేయండి

**హైదరాబాద్, డిసెంబర్ 28 (అక్షరం న్యూస్)**

రాష్ట్ర బీజేపీ సీనియర్ నేతలు విభేదాలను పక్కనబెట్టి పనిచేయాలని ఆ పార్టీ అగ్రనేత, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షా సూచించారు. ముఖ్యంగా నేతల మధ్య కోల్డ్‌వార్‌పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. గురువారం ఆయన కొంగరకలాన్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సదస్సులో పాల్గొన్నారు. అంతకుముందు నోవాటెల్ హెూటల్‌లో బీజేపీ సీనియర్లతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా అమిత్‌షా మాట్లాడుతూ.. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడొద్దని, లీకులు ఇవ్వొద్దని సూచించినట్టు సమాచారం.

అసెంబ్లీ ఎన్నికల్లో అంచనాలకు తగ్గట్టుగా ఎందుకు ఓట్లు, సీట్లు రాలేదని ఆరా తీసినట్టు తెలిసింది. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ 35% ఓటింగ్ సాధించడంతోపాటు పది లోక్‌సభ స్థానాలు గెలవాలని, అందుకు అనుగుణంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క ఎమ్మెల్యే సీటు గెలిచినా, నాలుగు ఎంపీ స్థానాల్లో విజయం సాధించామని, ఈసారి ఎమినిది మంది ఎమ్మెల్యేలు ఉన్నందున పదికి తగ్గకుండా ఎంపీ సీట్లు గెలవాలని అన్నారు. 'మరోసారి మోదీ విజయం చారిత్రక అవసరం' అనే తీర్మానాన్ని రాష్ట్రస్థాయి సమావేశంలో ఆమోదించారు. పది లోక్‌సభ స్థానాల్లో గెలిచేలా కృషి చేస్తామని క్యాడర్‌తో అమిత్‌షా ప్రతిజ్ఞ చేయించారు.

## ప్రజాపాలన సభలు షురూ..

రెండింటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తారా లేక రెండింటింకి అందిస్తారా అనే విషయమై ఎవరూ చెప్పడంలేదు. 500 రూపాయలకే వంట గ్యాస్ తెల్లరేషన్ కార్డు కలిగి ఉన్న వారికే ఇస్తారా, గ్యాస్‌కనెక్షన్ ఉన్న వారందరికీ ఇస్తారా అనే విషయమై స్పష్టత లేదు. రైతు భరోసాకు పెట్టుబడి సాయాన్ని పట్టాదారులందరికీ ఇస్తారా, కేవలం వ్యవసాయం చేసే రైతులకే ఇస్తారా అనే విషయం తెలియడం లేదు. మహాలక్ష్మి పథకం కింద నెలకు 2500 రూపాయలు స్వశక్తి సంఘాల్లో ఉండే మహిళలకే ఇస్తారా, తెల్లరేషన్ కార్డు కలిగిన మహిళలకే ఇస్తారా అనే విషయమై స్పష్టత లేదని అంటున్నారు. అధికారులు తీసుకున్న దరఖాస్తులన్నింటినీ కార్యాలయాల్లో కంప్యూటర్లలో వివరాలను నమోదు చేస్తున్నారు. రేషన్ కార్డులకు సంబంధించి ఒక ఫ్రొఫార్మా ఉంటే బాగుంటుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# చలాన్ల రాయితీకి సూపర్ రెస్పాన్స్..

**హైదరాబాద్, డిసెంబర్ 28 (అక్షరం న్యూస్)**

ట్రాఫిక్ పెండింగ్ చలాన్ల చెల్లింపునకు వాహనదారుల నుంచి విశేష స్పందన వస్తోంది. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 9.61 లక్షల చలాన్ల చెల్లింపులతో రూ.8.44 కోట్ల ఆదాయం లభించిందని రవాణా శాఖ వర్గాలు తెలిపాయి. హైదరాబాద్ పరిధిలో 3.54 లక్షల చలాన్ల ద్వారా రూ. 2.62 కోట్లు, సైబరాబాద్ పరిధిలో 1.82 లక్షల చలాన్ల చెల్లింపు ద్వారా రూ.1.80 కోట్లు, రాచకొండ పరిధిలో 93 వేల చలాన్లకు రూ.76.79 లక్షల ఆదాయం సమకూరిందని అధికారులు వెల్లడించారు. మరో వైపు చెల్లింపుల తాకిడితో తరచూ సర్వర్ హ్యాంగ్ అవుతోంది.పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల వసూలు విషయంలో తెలంగాణ పోలీసు శాఖ కీలక నిర్ణయం తీసుకుని.. చలాన్ల చెల్లింపులపై భారీ డిస్కౌంట్‌ను ప్రకటించింది. ద్విచక్ర వాహనాలకు చల్లాన్లపై 80 శాతం రాయితీ ప్రకటించింది. ఈనెల 26వ తేదీ నుంచి జనవరి 10వ తేదీ వరకు పెండింగ్ చలాన్లను డిస్కౌంట్‌తో కట్టే అవకాశం ఇచ్చారు.

# పీజేఆర్‌కు కేటీఆర్ నివాళి

**హైదరాబాద్, డిసెంబర్ 28 (అక్షరం న్యూస్)**

దివంగత ప్రజానేత పీ జనార్దన్‌రెడ్డి (పీజేఆర్) వర్ధంతి సందర్భంగా గురువారం ఖైరతాబాద్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ పూలమాలలు వేసి, నివాళులర్పించారు. పీజేఆర్ సేవలను గుర్తు చేశారు. అంతకు ముందు దోమలగూడలోని పీజేఆర్ తనయుడు మాజీ ఎమ్మెల్యే పీ విష్ణువర్ధన్‌రెడ్డి నివాసానికి కేటీఆర్ వెళ్లి, కుటుంబ సభ్యులతో మాట్లాడారు కేటీఆర్ వెంట మాజీ హెూం మంత్రి మహమూద్‌అలీ, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ముషీరాబాద్, జూబ్లీహిల్స్, ఖైరతాబాద్ ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, మాగంటి గోపీనాథ్, దానం నగేందర్, మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, భిక్షమయ్యగౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దాసోజు శ్రవణ్, నాయకులు గజ్జెల నాగేశ్, ముఠా జైసింహ తదితరులు పాల్గొన్నారు.

## కాలయాపనకే దరఖాస్తుల స్వీకరణ

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి

నిరుద్యోగ భృతిపై మాటమార్చిన డిప్యూటీ సీఎం భట్టి

బాన్సువాడ, డిసెంబర్ 28 : ప్రజా పాలన పేరిట రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరిస్తుందని.. ఇదంతా పార్లమెంట్ ఎన్నికల పరకు కాలయాపన చేసేందుకేనని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను జాప్యం చేయకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. గురువారం ఆయన కామారెడ్డి జిల్లా బాన్సువాడలో మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించి మాటతప్పిందని అన్నారు. పంట పెట్టుబడి కింద రూ.15 వేలు అందిస్తామని చెప్పినా, పాత పద్ధతిలో రూ.10 వేలకు కూడా దిక్కులేదని విమర్శించారు. నిరుద్యోగ భృతి హామీ ఇవ్వలేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో మాట మార్చడం సరికాదని అన్నారు. ప్రియాంక గాంధీ సభలో చెప్పిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ సర్కార్ ప్రజలకు కల్యాణలక్ష్మి , ఆసరా పింఛన్లు, రైతుబంధు, రైతుబీమా తదితర పథకాలను ఎక్కడా ఆపలేదని గుర్తుచేశారు.

వరినాట్లు పూర్తి చేయాలి..

నిజాంసాగర్ ఆయకట్టు కింద ఉన్న రైతులు వెంటనే వరినాట్లు పూర్తి చేయాలని, ఇప్పుడు నాట్లు వేయడంతో మార్చి చివరి నాటికి పంటలు కోత దశకు వస్తాయని ఎమ్మెల్యే పోచారం తెలిపారు. నిజాంసాగర్ నీటి విడుదల విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేదని పేర్కొన్నారు. నిజాంసాగర్ నీటి విడుదల 30 ఏండ్ల నుంచి కొనసాగుతున్నదని, ఇందులో రాజకీయ ప్రమేయం ఉండదని సూచించారు. చివరి ఆయకట్టుకు నీరందేలా రూ.150 కోట్లతో నియోజకవర్గంలో కాలువలు బాగుచేయించినట్టు తెలిపారు.

## గ్రామ సభలో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షులు పొదెం వీరయ్య

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /డిసెంబర్ 28/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం యొక్క ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఈరోజు భద్రాచలం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య ఈ కార్యక్రమానికి విచ్చేసిన పొదెం వీరయ్య స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి గారు, గ్రామ పంచాయతీ ఈవో శ్రీనివాస్ గారు పుష్పగుచ్ఛం అందించి సాదరంగా స్వాగతం పలకడం జరిగింది.

గ్రామ సభలో పాల్గొన్న వారిలో....

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి జిందా, దొడ్డిపట్ల కోటేష్,ధనకొండ ప్రసన్న,టిడిపి నాయకులు ఎండి అజిమ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరుచుకోవాలి

**రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం**

**ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందించాలనే సంకల్పంతో ఉన్నాం**

**గంగారం మండలం బావురుగొండ చింతగూడెం గ్రామంలో ప్రజా పాలన ప్రారంభోత్సవ వేడుకలో గంగారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు సుర్ణపాక సరోజన జగ్గారావు**







**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ డిసెంబర్ 28(అక్షరం న్యూస్)**

తెలంగాణలో ఉన్నది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని నిస్సహాయులకు సహాయం చేయడం ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందించాలనే సంకల్పంతో ప్రజాపాలన కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపర్చుకోవాలని గంగారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు సుర్ణపాక సరోజన జగ్గారావు కోరారు మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం బావురుగొండ చింతగూడెం గ్రామంలోని గ్రామ పంచాయతీ లో గురువారం నిర్వహించిన ప్రజాపాలన ప్రారంభ కార్యక్రమాన్ని గంగారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు సుర్ణపాక సరోజన జగ్గారావు సందేశాన్ని చదివి వినిపించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల హామీల అమలుకు చివరి వరుసలో ఉన్న పేదవారికి కూడా సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో ప్రజాపాలన కార్యక్రమానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని నిస్సహాయులకు సహాయం చేయడం స్వయంగా ప్రభుత్వమే అధికారులను గ్రామానికి పంపి ఇంటికి వచ్చి అర్హులైన పేదవారిని గుర్తించేందుకు సమాచారం తీసుకోవడం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరు తమ పూర్తి సమాచారం ఇచ్చి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రజా పాలన గ్రామసభల ద్వారా మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి ఇందిరమ్మ ఇల్లు, చేయూత పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియ అని కేవలం 8రోజుల ప్రక్రియ కాదని ప్రారంభం మాత్రమేనని రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధత చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు ఈ కార్యక్రమం పై ప్రతిపక్ష పార్టీల వారు ప్రజలలో అపోహలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని వందకు వంద శాతం అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించి తీరుతామని ప్రజలు కూడా ఎటువంటి అపోహలకు గురి కావద్దని అధికారులు కూడా స్పష్టమైన క్లారిటీ ఇవ్వాలని ఆయన కోరారు

తెలంగాణ ఏర్పడిన సందర్భంలో 75 వేల కోట్ల అప్పు, 16 వేల కోట్ల మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆరు లక్షల 70 వేల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చారని, వాస్తవ ఆర్థిక పరిస్థితిని ప్రజలకు చెప్పడానికే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం శ్వేత పత్రాన్ని ప్రజల ముందు పెట్టిందని అన్నారు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచి ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీల అమలుతో పాటు ఇతర ప్రజా అవసరాలను తీర్చేందుకు అంచలంచలుగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషీ చేస్తుందని అర్హత కలిగిన ప్రతి ఒక్కరు తమ పూర్తి సమాచారాన్ని అధికారులకు అందించి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకోవాలని గంగారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు సుర్ణపాక సరోజన జగ్గారావు కోరారు ఈకార్యక్రమంలో తహసీల్దార్ సి రాము ఎంపిడివో వి అపర్ణ యంపిఓ సత్యనారాయణ కార్యదర్శి జి రాములు ఐకెపి సిబ్బంది వివిధ అధికారులు (పజలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భముగా గంగారం మండల కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీ జెండాని ఎగురవేసిన అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు







**మహబూబాబాద్ జిల్లా గంగారం డిసెంబర్ 28(అక్షరం న్యూస్)**

ఈ రోజున గంగారం మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ పోటో వద్ద మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ వద్ద మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు మరియు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు సుర్ణపాక సరోజన జగ్గారావు జడ్పీటీసీ ఈసం రమ సురేష్ ఆధ్వర్యంలో 138వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయగా అట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గంగారం మండల మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు ఇందిరమ్మ పోటో కు పూలదండ వేసి కాంగ్రెస్ పార్టీ జెండాని ఎగురవేశారు. ఈ సందర్భంగా 138 వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గురించి చెప్పాలంటే ఈ రోజు సరిపోదు అని, ముఖ్యంగా 1884 లో ఒక బ్రిటిషర్ అయిన అలన్ ఆక్టావియాన్ హ్యూమ్ అనే వ్యక్తి దేశ ప్రయోజనాల కోసం ఇండియన్ నేషనల్ యూనియన్ గా ఏర్పడ్డ కాంగ్రెస్ పార్టీ 138 యేండ్ల నుండి భారత దేశం మీద ఇంత ప్రభావం చూపుతుంది అని ఎవరు అనుకోలేదు, ఇండియన్స్ అందరిని ఒక తాటి మీదకి తెచ్చి స్వాతంత్రం తెచ్చుకోవాలనే కాంక్షతో ఏర్పడ్డ ఈ కాంగ్రెస్ పార్టీ 1885 డిసెంబర్ 28 న దాదాబాయి నౌరోజీ చేతులమీదుగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ గా పేరు మార్చడం జరిగింది. అసలు ఏక ఛత్రాధిపత్యం వహించిన ఏకైక పార్టీ, స్వాతంత్ర్యం రాక ముందు బ్రిటిషర్ ల దగ్గరి నుండి స్వాతంత్ర్యం తీసుకు రావడానికి సరైన వేదిక లేక దిక్కు తోచని స్థితిలో ఆ సేతు హిమాచలాన్ని సైతం ఒక తాటి మీదకి తెచ్చి భారతీయుడి నర, నరాన ఉద్యమ స్ఫూర్తి తీసుకు వచ్చిన పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ, వందల సంవత్సరాల బానిస సంకెళ్లను తెంపి, ఓ మహోజ్వల ఘట్టానికి తెరలేపిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, ఆరు దశకాల పాటు పోరాటం సాగించి భారత మాత నుదిటి మీద స్వాతంత్ర తిలకం దిద్దిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, స్వాతంత్రం సిద్దించాక ఏడు దశాబ్దాలు నవ భారతానికి అడుగులు వేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అలా ఆవిర్భావం నుండి భారత దేశ అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం, వందేమాతరం ఉద్యమం,సహాయ నిరాకరణ ఉద్యమాలతో బ్రిటిషర్స్ పై ఒత్తిడి తెచ్చి 1947 లో స్వరాజ్యాన్ని సాధించి పెట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, గోపాల కృష్ణ గోఖలే, బాలగంగాధర్ తిలక్ లతో రెండు బాగాలుగా విడిపోయిన కాంగ్రెస్ పార్టీ 1919 లో మహాత్ముడి రాకతో కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టాక అందరిని ఒక తాటి మీదకి తెచ్చిన ఘనత మహాత్ముడికే చెందుతుంది. స్వాతంత్ర అనంతరం కూడా ఏడు దశాబ్దాలు నవ భారతాన్ని నిర్మించిన కాంగ్రెస్ పార్టీ ఎంతో మంది మహానీయులను మనకు అందించింది. అసలు కాంగ్రెస్ పార్టీ లేకుండా దేశ చరిత్ర లేదు, అసలు కాంగ్రెస్ పార్టీ లేకుంటే రాజకీయమే లేదు అని కాంగ్రెస్ పార్టీని కొనియాడారు. అసలు భారత దేశ మహోజ్వల భవిష్యత్ కి బాటలు వేసింది.కాంగ్రెస్ పార్టీ నుండి తొలి ప్రధానిగా హస్తినలో త్రివర్ణ పతాకాన్ని ఎగరేసిన జవహర్ లాల్ నెహ్రు తను కళలు కన్నా భారతావని నిర్మించడంలో సఫలమై భారత దేశ రాజకీయ చరిత్రను నెలకొల్పిన మహా ఘనుడు అని, ఇతను దేశానికి పంచ వర్ష ప్రణాళికలు, ఆనకట్టల నిర్మాణానికి పునాదులు వేసి దేశ భవిష్యత్ ని మరో అడుగు ముందుకు వేయించి ప్రపంచ శాంతికి కూడా బాటలు వేసాడు. 1947 లో దేశ విభజన, కాశ్మీర్ యుద్ధం, 1962 లో చైనా యుద్ధం నెహ్రు ధృడ సంకల్పాన్ని కించిత్తు కూడా కదిలించలేకపోయాయి. 17 ఏండ్లు పాలించిన నెహ్రూ అభినవ భారతాన్ని నిర్మించడంలో జాతికే మార్గదర్శకుడు అయ్యాడు అని కితాబిచ్చారు. ఇటువంటి గొప్ప చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీలో నేను ఉండి ప్రజా సేవ చేస్తున్నందుకు నాకు చాలా గర్వాంగా ఉన్నది అని అన్నారు. అలాగే ఎంతో మంది మహా, మహులు ఉన్న పార్టీలో నేను కూడా ఉండడం నా అదృష్టంగా భావిస్తున్న అని కాంగ్రెస్ పార్టీ ని కొనియాడారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ప్రభుత్వం చేపట్టి దేశానికి వెన్నుముక అయిన రైతన్నకు అండగా నిలబడి, ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే మొదటి సంతకం ఆరు గ్యారంటీల ఫైల్ పైన పెట్టీ కాంగ్రెస్ పార్టీ అంటే పేదల పార్టీ అని మరోసారి నిరూపించారు. సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఆరోగ్య శ్రీ ద్వారా ఉచిత వైద్య సదుపాయం 10 లక్షలకు పెంచగా, నేడు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భముగా మహాలక్ష్మి పథకం ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, ప్రతి మహిళకు 2500/- రూపాయలు, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా ద్వారా రైతులకు, కౌలు రైతులకు పెట్టుబడి సాయం, చేయూత పథకం ద్వారా వృద్ధులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు పెన్షన్ అందించడానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి ముడిగె వీరభద్ర సర్పంచ్ లు చింత సారక్క చుంచ వెంకటలక్ష్మి ఈసం సమ్మయ్య మద్దెల సాంబయ్య. చెరుకుల సారలక్ష్మి కాంతారావు ఉప సర్పంచ్ దనసరి సారయ్య మండల మహిళా అధ్యక్షురాలు ఈసం నర్సక్క జిల్లా మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రేస్ ఆవిర్భావ దినోత్సవం.



**హనుమకొండ/ పరకాల /డిసెంబర్ 28, అక్షరం న్యూస్.**

కాంగ్రెస్ పార్టీ139 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శాయంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అనేక పోరాటాలు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని స్వాతంత్రం అనంతరం కూడా దేశంలోని బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంస్కరణలు తీసుకువచ్చిందనారు. మన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పేదల కోసం ఆరు గ్యారెంటీలను తీసుకువచ్చిందని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దేశ సార్వభౌమాధికారాన్ని పెంపొందించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అనిరాష్ట్రంలో వలె దేశంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావలసిన ఆవశ్యకత ఉందని ఆ దిశగా రాబోయే ఎలక్షన్లలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దకొడెపాక సర్పంచ్ అబ్బు ప్రకాశ్ రెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు చిందం రవి, నిమ్మల రమేష్, మామిడిపల్లి సాంబయ్య, నాగేశ్వరరావు, హైదర్ రఫీ, శాయంపేట గ్రామ శాఖ అధ్యక్షు ప్రధాన కార్యదర్శి రవిపాల్ రాజు, మార్కండేయ, రజనీకాంత్, రాజేందర్, కట్టయ్య, జంగారెడ్డి, కుమారస్వామి, మోర శ్రీను, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించిన కౌన్సిలర్ పూర్ణ చారి.

**హనుమకొండ/ పరకాల /డిసెంబర్ 28, అక్షరం న్యూస్.**



కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అభయహస్తం ఆరు గ్యారంటీలు పథకంలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం గురువారం రోజు పరకాల పట్టణంలోని తొమ్మిదవ వార్డులో గల శ్రీనివాస్ కాలనీలోని చేనేత సంఘం వద్ద స్థానిక కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఎల్వోలు అమరావతి, రమాదేవి, ఆశ వర్కర్ శైలజ, పద్మ, నరోత్తం రెడ్డి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన నాగుర్ల.



**హనుమకొండ/ పరకాల /డిసెంబర్ 28, అక్షరం న్యూస్.**

మడికొండ సత్య సాయి కన్వెన్షన్ లో జరిగిన అడిషనల్ ఎస్పీ పుల్ల శోభన్ కుమారుడు వివాహానికి, ములుగు రోడ్డు వేంకటేశ్వర గార్డెన్స్ లో జరిగిన మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యా సాగర్ కుమారుడి వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగుర్ల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ,నాయకులు కౌడగాని రాంబాబు , జెండా రాజేష్ ,కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు వీరగంటి రవీందర్, రామ బాపు రావు తదితరులు పాల్గొన్నారు.

## అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభించిన అధికారులు.

**హనుమకొండ/ పరకాల /డిసెంబర్ 28, అక్షరం న్యూస్.**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల కార్యక్రమం గురువారం నుండి జనవరి ఆరో తారీకు వరకు అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మొదటగా పరకాల మండలం అలియాబాద్ గ్రామంలో పరకాల ఆర్డిఓ శ్రీనివాస్ ప్రారంభించారు. గ్రామంలోని దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ప్రజలకు ఉన్న సమస్యలను తెలుసుకొని పత్రాలను పూర్తిగా నింపే విధంగా అధికారులు ప్రజలకు సహకరించారు. ఈ కార్యక్రమంలో పరకాల తహసిల్దార్ మహేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ శాతరాశి రమాదేవి, బిఆర్ఎస్ నాయకులు సనత్ కుమార్ పటేల్, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన, జనం మెచ్చిన పార్టీ కాంగ్రెస్ .

**కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని సుపరిపాలన అందిస్తుంది.**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.**



**హనుమకొండ/ పరకాల /డిసెంబర్ 28, అక్షరం న్యూస్.**

కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కాంగ్రెస్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ ఎల్లప్పుడూ ప్రజల శ్రేయస్సు పురోగతి కోసం పని చేస్తుందని అన్నారు. సత్యం, అహింస పోరాట మార్గాన్ని ఎంచుకుని, ప్రజల ప్రయోజనాల కోసం నేను భాగమైనందుకు గర్వపడుతున్నానని అన్నారు. స్వతంత్ర ఉద్యమం ద్వారా భారతదేశం సాధించాలని స్వతంత్రం వచ్చిన తర్వాత కూడా నెహ్రూ గాంధీ నుండి మొదలుకొని నేటి రాహుల్ గాంధీ వరకు దేశ సమగ్రతకు దేశ అభివృద్ధి ధ్యేయంగా సర్వ మతాల ఐక్యత కోసం పాటుపడ్డ చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, మండలాధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 139వ కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



**పెద్దపల్లి రూరల్ డిసెంబర్ 28 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం హమ్మంతుని పేట గ్రామంలో 139వ అఖిల భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా... గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించిన పెద్దపల్లి శాసనసభ్యులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన 6 గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం



**పెద్దపల్లి టౌన్ డిసెంబరు 28 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణంలోని ఐటిఐ గ్రౌండ్ ఆవరణలో గురువారం ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారింటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కమిషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరూ తప్పులు లేకుండా ప్రజాపాలన ఫారమ్ నింపుకొని సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్సై మహేందర్ ఏఈఈ సతీష్ మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్ కౌన్సిలర్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం.

**- మండల పార్టీ అధ్యక్షుడు సొల్లేటి మాధవరెడ్డి.**



**వరంగల్ జిల్లా /సంగెం /డిసెంబర్ 28/అక్షరం న్యూస్.**

సంగెం మండల కేంద్రంలో 139వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవంసందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించడం జరిగింది, మండల పార్టీ అధ్యక్షులు చోళ్ళేటి మాధవ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్లకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ అమలుకు శ్రీకారం చుట్టిన సందర్భంగా ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు, ప్రజా పాలన పేరుతో ప్రజల వద్దకి ప్రభుత్వాన్ని తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దక్కింది, ఈ కార్యక్రమంలోమండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేట్టిపల్లి రమేష్,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఆగపాటి రాజు, కిసాన్ సెల్ అధ్యక్షులు అచ్చ నాగరాజు, మాజీ సర్పంచ్ పిఎసిఎస్ డైరెక్టర్ జనగాం రమేష్, గుండేటి రాజ్ కుమార్ మాజీ సర్పంచ్ గుండేటి ఎల్లయ్య, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు మెట్టుపల్లి ఏలియా, గుండేటి శ్రీకర్,ఆగపాటి రామకృష్ణ, జిల్లా నాయకులు గుమ్మడి హరిబాబు, పులి సాంబయ్యగౌడ్, కొట్టం సంపత్, ఎండి పాషా, పోలబోయిన శ్రీనివాస్, మెట్టుపల్లి కుమార్, మెట్టుపల్లి వంశీ, గుండేటి రాజు, గుండేటి కోర్నేలు, వద్దూరి శ్రీనివాస్, మెట్టుపల్లి స్వామి పాల్గొన్నారు

## ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభం

**సూర్యాపేట/ నేరేడుచర్ల/డిసెంబర్ 28 (అక్షరం న్యూస్):-**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమం ను నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో గురువారం మూడు వార్డులలో ప్రారంభించడం జరిగింది .ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు గాను దరఖాస్తు ఫారాలను ఈ కార్యక్రమంలో అభ్యర్థుల నుంచి తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయ బాబు, కమిషనర్ వెంకటేశ్వర్లు కౌన్సిలర్స్ కొనతం వెంకటరెడ్డి, రణపంగ నాగయ్య , షహనాస్ కొనమగండ్ల సరిత నూకల సుగుణ బచ్చలకూర ప్రకాష్ మేనేజర్ అశోక్ రెడ్డి కార్యాలయ అధికారులు వార్డుధికారులు ఆర్పీలు అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీకి పునర్వైభవం తెస్తాం : టిడిపి నాయకులు

**హనుమకొండ/ పరకాల /డిసెంబర్ 28, అక్షరం న్యూస్.**

ప్రజా సమస్యలపై పోరాడడం ద్వారా భాధ్యతాయితమైన, ప్రతిపక్షంగా పని చేయడం ద్వారా తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పునర్వైభవం తీసుకొస్తాం అని ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు కూడా మాజీ చైర్మన్ గట్టు ప్రసాద్ బాబు అన్నారు. పరకాలలో ఏర్పాటు చేసిన పరకాల భూపాలపల్లి నియోజకవర్గాల విస్తృత స్థాయి సమావేశం నియోజకవర్గం ఇంచార్జి కందుకూరి నరేష్, భూపాలపల్లి ఇంచార్జి మొక్కిరాల జనార్ధన్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరు అయినా గట్టు ప్రసాద్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం కావున ఇచ్చిన హామీలు అమలు,పరిపాలన తీరుపై కొంత సమయం ఇచ్చి స్పందించాల్సిన అవసరం ఉంది.అదే సమయంలో ఇచ్చిన హామీలు అమలు విషయంలో గానీ, పరిపాలన విషయంలో గానీ ఏమైనా లోపం జరిగితే ప్రజల తరుపున నిలబడి బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా నిలబడాల్సిన బాధ్యత తెలుగుదేశం పార్టీ పైన ఉంది. సాగునీరు, కరెంటు లాంటి ఎన్నో సమస్యలు ఉన్నాయి. వీటన్నిటి విషయంలో ప్రజల తరఫున నిలబడాల్సిన అవసరం మనకు ఉంది. పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది.నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీలా వ్యవహారించకుండా చూసుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. ఈ విషయంలో ప్రజలను చైతన్య పరచాల్సిన, ఏకం చేయాల్సిన భాధ్యత తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై ఉంది.ప్రతి తెలుగుదేశం కార్యకర్త నాయకులు పార్టీ పునరుత్తేజం కోసం, పునర్వైభవం కోసం అంకితభావం తో పనిచేయాలి. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు జి.ఎల్ శ్రీధర్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాగవెల్లి సురేష్,రాష్ట్ర బీసీ సెల్ నాయకులు ఎలుగు వెంకటేశ్వర్లు, పార్లమెంట్



నాయకులు కందుకూరు చంద్రమోహన్, పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్, వరంగల్ పార్లమెంట్ కార్యనిర్వాక కార్యదర్శి మాచర్ల నగేష్, భూపాలపల్లి జిల్లా నాయకులు మేకల సుధాకర్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గంగాధర వీరాంజనేయులు, సాగంటి ప్రకాష్, మూర్తి, రేవూరి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన పారదర్శకంగా ప్రజా పాలన...!

### ప్రజా పాలనతో సమస్యల పరిష్కారం.
### 100 రోజుల్లో 6 గ్యారంటీస్ అమలు చేస్తాం.
### వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్.







**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ - 28 (అక్షరం న్యూస్):**
అర్హులైన పేదలకు ఆరు గ్యారెంటీల అమలే లక్ష్యంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు..గురువారం వేములవాడ పట్టణంలోని 3,4 వార్డుల్లో,కోడుముంజ గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమన్నీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు.. కోడుముంజ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జండా ఆవిష్కరణ చేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు రాష్ట్రంలోని ప్రజల స్థితిగతులు తెలుసుకునేందుకు ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలోని వార్డులలో సభ నిర్వహించి ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు.గ్రామంలో నిర్వహించే ప్రజాపాలన సభ ముగిసిన తరువాత కూడా ప్రజలు పంచాయతీ కార్యాలయంలో జనవరి 6 వరకు తమ దరఖాస్తు సమర్పించే అవకాశం ఉందని,ఈ మేరకు సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు మార్గదర్శకాలు జారిచేశారు..నూతన ప్రభుత్వం ఏర్పడిన 2 రోజుల్లోనే రెండు గ్యారెంటీలను అమలు చేశామని , ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలను తూచా తప్పకుండా అమలు చేసే కార్యాచరణ ప్రభుత్వం ప్రారంభించిందని,అర్హులందరికీ పథకాలు వర్తింప చేసేందుకు పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ప్రజాప్రాలన గ్రామసభల సమయంలో ఆరు గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తుల తో పాటు ప్రజలు తమకు ఉన్న ఇతర సమస్యలపై దరఖాస్తులు సమర్పిస్తే వాటిని ప్రత్యేక కౌంటర్ల ద్వారా సేకరించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు..పాలనలో మార్పు కావాలని ప్రజలు ఇచ్చిన తీర్పు మేరకు రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు.ప్రజలు ఆకర్షించిన మార్పును వారికి అందించే దిశగా, పేదవాడి ముఖంలో చిరునవ్వు వచ్చే విధంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందన్నారు..మహిళలకు అందించిన ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణంలో భాగంగా ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 4 కోట్ల జీరో టికెట్స్ జారీ చేయడం జరిగిందని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. ప్రజా పాలన కార్యక్రమానికి వచ్చే దరఖాస్తు దారులను చిరునవ్వుతో స్వాగతించాలని కోరారు..

# ప్రజల వద్దకే ప్రజా పాలన ప్రారంభం

### మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యెల్ల బాల్ రెడ్డి

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-28(అక్షరం న్యూస్)**
ప్రజల వద్దకే కాంగ్రెస్ పరిపాలన (ప్రజా పాలన )కార్యక్రమం ప్రారంభం అయిందనిముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి అన్నారు ఆరు గ్యారేంటిల ప్రారంభోత్సవా నేపథ్యంలో మండలంలోని అవునూర్ బంధనకల్ గ్రామాల్లో జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని పరిశీలించారు.ప్రజలకు తగు సూచనలు చేస్తూ అధికారులతో మాట్లాడి ప్రజా పాలనకు వస్తున్న స్పందన పైన ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చామని దాని నిలబెట్టుకుంటూ కేవలం నెల రోజులు గడవకముందే ప్రజా పాలనలోని ఆరు గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టి చరిత్ర సృష్టించింది అన్నారు. ఇంతకుముందు ఉన్న ప్రభుత్వం సంవత్సరాలు గడుస్తున్న హామీలు అమలు చేయలేదని ఎద్దేవా చేశారు.దొరల పాలన అంతమై ప్రజా పాలన ప్రారంభమైందనిఅన్నారుదరఖాస్తుల స్వీకరణలో ప్రజలు ఇబ్బందులు పడొద్దని షామియానాలు, కుర్చీలు, మంచినీటి సౌకర్యం, చదువురాని వారికి ఫారం నింపే బాధ్యతలను అధికారులు తీసుకున్నారన్నారు. ఇందిరమ్మ రాజ్యమే లక్ష్యంగా నమ్మి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చినందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలలో ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ ని పది లక్షలకు పెంచుతూ అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. మహిళలకు, పురుషులకు వేరువేరుగా కౌంటర్లను ఏర్పాటు చేసారని పేర్కొన్నారు. గ్రామ సభ జరిగే చోట హెల్ప్ డెస్క్ సైతం ఏర్పాటు చేశారన్నారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేకపోయినా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు స్వీకరించిన అధికారులు ఆ దరఖాస్తుదారుడికి రసీదును సైతం ఇస్తారన్నారు. మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దు అని తెలిపారు .కాంగ్రెస్ పార్టీ పైన ప్రజలకు పూర్తి విశ్వాసం ఉన్నందునే అధికారం ఇచ్చారు అన్నారు. ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేయకుండా ప్రజల వద్దకే పాలన నిర్వహిస్తున్నము అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ ,కిసాన్ సేల్ మండల అధ్యక్షులు సారగొండ రాంరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు, బిసి సెల్ మండల అధ్యక్షులు శీల ప్రశాంత్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు ఎదునూరి భానుచంద,ర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రంజాన్ నరేష్,దీటి నర్సింలు ఆవునూర్ గ్రామ శాఖ అధ్యక్షులు భత్తుల నవీన్ బదనకల్ గ్రామ





శాఖ అధ్యక్షులు రాయం రంజిత్ సీనియర్ నాయకులు ఉచ్చిడి బాల్ రెడ్డి కరుణాకర్ తుపాకుల శ్రీనివాస్ రాజయ్య రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టీయూసీ గెలిచిన సందర్భంగా సీట్ల పంపిణీ

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 28 అక్షరం న్యూస్:**
రామగుండం డివిజన్ 3 లో ఐఎన్టీయూసీ యూనియన్ భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా గురువారం ఆర్జి- 3 జిఎం కార్యాలయంలో సివిల్ సూపర్వైజర్ బెల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో అధికారులకు, ఉద్యోగులకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది.. ఈ సందర్భంగా ఐఎన్టియుసి యూనియన్ కి సహకరించి ఓటేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో తోట రవి, రాజు,ఉషా, జ్యోతి,మల్లికా, లావణ్య,అమిహా వీరందరు వివిధ డిపార్ట్మెంట్ లలో స్వీట్స్ పంచుతూ సంబరాలు చేసుకోవడం జరిగింది..



## నిస్సహాయునికి ఆసరా నిత్యవసర సరుకులు పంపిణీ

**జ్యోతి నగర్ డిసెంబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రెండవ డివిజన్ లో పీ.కే. రామయ్య కాలనీలో ఇటీవల మతిస్థిమితం కోల్పోయి కనబడకుండా వెల్లి పోయిన వ్యక్తి యొక్క దీనస్థితిలో.. ఉన్న కుటుంబానికి.. ఆసరాగా సహాయపడాలని.. పసుల.ప్రకాష్ ఆధ్వర్యంలో గురువారం (25)కిలోల "బియ్యం మరియు "నిత్యావసర 'సరుకులు అందించారుఈ యొక్క కార్యక్రమంలో.. సంజిత్.ప్రసాద్ , శంకర్.సునాని , శేఖర్.నాయక్ , డాంగి.కుమార్ నాయక్ , పసుల.మల్లేష్.. తదితరులు పాల్గొన్నారు.. ఎవరికి సహాయమైనా అడగగానే ముందుండే.. "పసుల.ప్రకాష్ ను కాలనీవాసులు అభినందించారు.



## జనవరి 31 లోగా పాలిటెక్నిక్ బ్రిడ్జ్ కోర్స్ లో చేరాలి
## ఐటిఐ ప్రిన్సిపాల్ ఏ.నర్సింహా చారి

**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ -28 అక్షరం న్యూస్:**
ఐ.టి.ఐ. లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు పాలిటెక్నిక్ ద్వితీయ సంవత్సరం నందు ప్రవేశం కొరకు బ్రిడ్జ్ కోర్స్ చేయడానికి ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు జనవరి 31 లోగా చేరాలని ఐటిఐ ప్రిన్సిపాల్ ఏ. నర్సింహాచారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.60 శాతం మార్కులతో ఐటిఐ రెండు సంవత్సరాల కోర్సు పూర్తి చేసినవిద్యార్థులు పాలిటెక్నిక్ ద్వితీయ సంవత్సరం నందు ప్రవేశం కొరకు బ్రిడ్జ్ కోర్స్ పూర్తి చేయాల్సి ఉంటుందని, బ్రిడ్జి కోర్సు చేయుటకు ఆసక్తి, అర్హత గల ఐటిఐ ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులు జనవరి 31 లోగా చేరాలని, బ్రిడ్జ్ కోర్సులో సీట్ల కేటాయింపు మెరిట్ ప్రకారం ఐటిఐ మార్కుల ప్రాతిపదికన జరుగుతుందని, ఈ అవకాశాన్ని ఆసక్తి గలవారు సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ ప్రిన్సిపల్ ఆ ప్రకటనలో తెలిపారు.

## అభయ హస్తం దరఖాస్తు ఫారాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్.



**హనుమకొండ/ పరకాల /డిసెంబర్ 28, అక్షరం న్యూస్.**
పరకాల మున్సిపాలిటీ ఒకటో వార్డు పరిదిలో గురువారం రోజు రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటిల పథకం కోసం ప్రజల నుండి దరఖాస్తు ఫారంలు స్వీకరణ తీరుతెన్నులను పరిశీలిస్తున్న హనుమకొండ అడిషనల్ కలెక్టర్ రాధికా గుప్తా,మునిసిపల్ కమిషనర్ తిరునగరి శేషా%శీ%జనేయ స్వామి , స్థానిక కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, సంబంధిత అధికారులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ మండలములో ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-28(అక్షరం న్యూస్)**
ముస్తాబాద్ మండల కేంద్రం లోకాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యెల్ల బాల్ రెడ్డి స్థానిక రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద పార్టీ జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ శ్రేణులకు, అందరికీ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.దేశానికి స్వాతంత్ర్యం తీసుకు వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ అవతరించిందని, ఆనాటి నుంచి దేశ సమగ్రతను కాంగ్రెస్ కాపాడుతూ వచ్చిందన్నారు. మహాత్ముడు మరణించినా ఆయన స్ఫూర్తిని కాంగ్రెస్ కొనసాగిస్తోందని, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ పరిపాలనలో సమూల మార్పులు తీసుకొచ్చారని, దేశ సమగ్రతను కాపాడటంలో విదేశీ శక్తులకు వ్యతిరేకంగా ఇందిరాగాంధీ కొట్లాడారని కొనియాడారు.నేతలను బలిగొన్నా దేశ ప్రజల కోసం, దేశ అభ్యున్నతికి రాజీవ్ గాంధీ ఎంతో కృషి చేశారన్నారు. ప్రపంచ దేశాల ముందు శక్తివంతమైన దేశంగా భారత్‌ను నిలబెట్టారన్నారు. 1885 డిసెంబర్ 8న బొంబాయిలో 72 మంది తో ఏర్పడ్డ జాతీయ కాంగ్రెస్ పార్టీ నేడు దేశంలోని 140 కోట్ల ప్రజల హృదయాలను గెలుచుకుందన్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రజల్లో జాతీయ భావాన్ని రేకెత్తించి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన పార్టీ కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు.దేశంలో ప్రజలను ఐక్యం చేసి బ్రిటిష్ వారి నుంచి దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో కీలకపాత్ర వహించింది కాంగ్రెస్ అని అన్నారు. ఎంతో మంది స్వతంత్ర పోరాటంలో భాగస్వాములు అయ్యి కుటుంబాలను, ఆస్తులను త్యాగం చేసి ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారన్నారు. ఒకవైపు ప్రజలు కనీస అవసరాలు తీర్చడం, మరోవైపు దేశాన్ని పటిష్టం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేసిన సేవలు ప్రజలు మరవలేరన్నారు. కాంగ్రెస్ పార్టీ 139 ఏళ్లుగా ఈ దేశంలో ఒక పటిష్టమైన పార్టీగా నెలదొక్కుకుందంటే ఆ పార్టీ మూల సిద్ధాంతాలు.. పార్టీలోని నాయకులు కారణమన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి ఫలితంగా అధికారంలోకి వచ్చామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని విజయ తీరాలకు తీసుకెళ్లి రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు కాంగ్రెస్ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ - 28 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని 3,4 వ వార్డు లక్ష్మీపురం లో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్..ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, వేములవాడ ఆర్ డి ఓ, కౌన్సిలర్లు నిమశెట్టి విజయ్, మారం కుమార్, వంగల దివ్య శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకట స్వామి, కాంగ్రెస్ నాయకులు చిలుక రమేష్, పుల్కామ్ రాజు, కూరగాయల కొమురయ్య, కనికరపు రాకేష్, తోట రాజు, కోలాకానీ రాజు, నాగుల విష్ణు, తదితరులు పాల్గొన్నారు

## జనవరి 2న సదరం స్లాట్ బుకింగ్.
## డి.ఆర్.డి.ఓ వి. శ్రీధర్

**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ -28 అక్షరం న్యూస్**

దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం జనవరి 2న మంగళవారం ఉదయం 11-35 గంటల నుండి మీ- సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వి. శ్రీధర్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు.క్రొత్తగా సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు, తాత్కాలిక సదరం సర్టిఫికేట్ ఉన్నవారు రెన్యువల్ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని, శారీరక వైకల్యం ఉన్నవారు జనవరి 4, 25 తేదీలలో నిర్వహించు క్యాంప్ స్లాట్ ల కొరకు, దృష్టి లోపం ఉన్నవారు జనవరి 11 నాటి స్లాట్ కొరకు, మానసిక అంగ వైకల్యం, బుద్ధి మాన్యం ఉన్న వారు జనవరి 18వ తేదీ స్లాట్ కొరకు, వినికిడి లోపం గలవారు జనవరి 25 నాటి స్లాట్ నమోదు కొరకు జనవరి 2న ఉదయం 11-35 గంటల నుండి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ నమోదు చేసుకోవాలని, స్లాట్ బుకింగ్ అనంతరం మెడికల్ క్యాంపులకు వచ్చే సందర్భంలో దరఖాస్తుదారు దివ్యాంగుల రసీదుతో పాటు వికలాంగత్వ పరీక్షా కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్ట్ లను తీసుకొని రావాలని డి.ఆర్.డి.ఓ. శ్రీధర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ప్రజల వద్దకు పాలన అందించేందుకు ప్రజా పాలన కార్యక్రమం రూపకల్పన

- **పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు**
- **గ్యారెంటీ పథకాల అమలుపై అపోహలు వద్దు, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందిస్తాంలి**
- **సుల్తానాబాద్ , పెద్దపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన సభలలో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పాల్గోన్న పెద్దపల్లి ఎమ్మెల్యే**

పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్-28 అక్షరం న్యూస్

ప్రజల వద్దకు పాలన అందించేందుకు ప్రజా పాలన కార్యక్రమం రూపకల్పన చేశామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సుల్తానాబాద్ మండలంలోని మియాపూర్, పెద్దపల్లి మండలంలోని హనుమంతుని పేట గ్రామాలలో ఉదయం ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభలలో లిఅదనపు కలెక్టర్ శ్రామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పాల్గొన్నారు. ప్రజాపాలన గ్రామ సభలో ముందస్తుగా ప్రజాపాలన కార్యక్రమం ఉద్దేశం వివరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు పంపిన సందేశాన్ని సంభందిత అధికారులు చదివి వినిపించారు. అనంతరం లిపెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు




మాట్లాడుతూ,లి ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచి 6 గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

ప్రజా పాలన కార్యక్రమం కింద మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్ల పథకాల కింద దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, గ్రామంలోని ప్రతి కుటుంబం వారి కుటుంబ పరిధిలో రావాల్సిన పథకాలకు దరఖాస్తులను ప్రజాపాలన కార్యక్రమంలో సమర్పించాలని ఎమ్మెల్యే తెలిపారు.

గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన సభలో దరఖాస్తులు సమర్పించలేని వారు జనవరి 6 వరకు తమ దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శికి అందజేయాలని, గ్రామంలోని అర్హత గల ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకునే విధంగా పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే సూచించారు. గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి వర్తింపజేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని, పథకాల అమలుపై దళారులు, ఇతరులు చెప్పే మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని అనవసరమైన అపోహలు పెట్టుకోవద్దని ఎమ్మెల్యే అన్నారు.

6 గ్యారంటీలను బాధ్యతాయుతంగా అమలు చేయడం జరుగుతుందని, ఇప్పటికే ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి రెండు పథకాలను అమలు చేశామని, మిగతా పథకాలను ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ప్రజా పాలనా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారులు పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జడ్పీటిసి స్వరూప, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## అన్ని పథకాలకు కుటుంబం మొత్తం ఒకే దరఖాస్తు ఇవ్వాలి... జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 28 / అక్షరం న్యూస్ :/

అర్హులకు ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూర్చేందుకు ప్రజా పాలన కార్యక్రమం అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ తెలిపారు. నేలకొండపల్లి మండలం ఆరెగూడెం గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన సభలో పోలీస్ కమిషనర్ విష్ణు వారియర్ తో కలిసి పాల్గొన్నారు. సభ ఏర్పాట్లు కౌంటర్లు స్వీకరించిన దరఖాస్తులు ఏ ఏ పథకాలకు దరఖాస్తులో పేర్కొంటున్నది కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రశీదు తీసుకుంటున్నది లేనిది ప్రజలను అడిగి రశీదు తప్పక తీసుకొని భద్రపరుచుకోవాలని కోరారు. సభలో ముందస్తుగా ప్రజాపాలన కార్యక్రమం ఉద్దేశం వివరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాటు చేశామని డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో ప్రజా పాలన సభలు నిర్వహించేందుకు 62 బృందాలు ఏర్పాటు చేశామని అన్నారు. దరఖాస్తుదారులు ముందస్తుగా దరఖాస్తును నింపి సభ వద్దకు రావాలని కలెక్టర్ కోరారు. కుటుంబం నుంచి ఒకరు వచ్చి దరఖాస్తు చేస్తేసరిపోతుందన్నారు. దీంతో అని పథకాలకు సంబంధించిన కుటుంబం యూనిట్ గా ఒక దరఖాస్తు మాత్రమే సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి సభ వద్ద హెల్ప్ డిస్క్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆదాయం రేషన్ కార్డుల జిరాక్స్ ప్రతులు సమర్పించాలని ఆదాయం కమ్యూనిటీ సర్టిఫికెట్లు అడగటం లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరెగూడెం సర్పంచ్ రామకృష్ణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తొలి రోజంత ఉత్సాహంతో రానున్న ఏడు రోజులు కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించండి :

- **ఆధార్ సెంటర్, జిరాక్స్ సెంటర్ లలో అధిక డబ్బులు వసూలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం...**
- **జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల...**

భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం /డిసెంబర్ 28/అక్షరం న్యూస్ :

ప్రజాపాలన కార్యక్రమం మొదటిరోజు విజయవంతం కావడం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల హర్షం వ్యక్తం చేశారు. తొలి రోజంత ఉత్సాహంతో రానున్న ఏడు రోజులు పాటు కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించాలని ఆమె సూచించారు. ప్రజా సమస్యలు క్షేత్రస్థాయిలో పరిష్కరించడానికి ప్రభుత్వం ఎంతో. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం ప్రజాపాలన అని ఆమె చెప్పారు. గ్రామసభల్లో దరఖాస్తులు స్వీకరణకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని మొత్తం 481 గ్రామపంచాయతీలు, నాలుగు మున్సిపాలిటీలలో గురువారం ప్రారంభమైన ఈ ప్రజాపాలన కార్యక్రమంలో పజలు అధికసంఖ్యలో దరఖాస్తులు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం నిర్వహణ ద్వారా ప్రభుత్వం ప్రకటించిన ఐదు గ్యారంటీలైన మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాల కు ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు చెప్పారు. తొలి రోజు 83 గ్రామపంచాయతీలు, 23 మున్సిపాలిటీ వార్డుల్లో గ్రామసభలు నిర్వహించామని, 52880 కుటుంబాల నుండి 25087 దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు.



స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు బాధ్యతగా రసీదు అందజేయడంతో పాటు రిజిస్టర్ లో నమోదు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి రోజు రెండు షిఫ్టులలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. ప్రతి ఇంటికి ప్రజాపాలన దరఖాస్తులు ఉచితంగా అందచేస్తున్నామని చెప్పారు. ప్రజలు దళారుల బారిన పడొద్దని ఆమె సూచించారు. దరఖాస్తులు నింపుటకు ప్రజల సహాయార్థం ప్రతి కౌంటర్లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటుతో పాటు ప్రభుత్వ యంత్రాంగం ద్వారా దరఖాస్తులు నింపుటకు సహాయ, సహకారాలు అందిస్తున్నట్లు చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య వార్తలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాటిని నమ్మొద్దని చెప్పారు. ఎవరైనా జిరాక్స్ అవసరం ఉంటే నామమాత్రపు అంటే ప్రస్తుతం ఉన్న ధర మాత్రమే తీసుకోవాలని, అధికంగా వసూలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదుతో పాటు సంబంధిత జిరాక్స్ కేంద్రం అనుమతులు రద్దు చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిరాక్స్ కేంద్రాలపై పర్యవేక్షణ చేయాలని, ఎవరైనా ఎక్కువ వసూలు చేస్తే సంబంధిత తహసీల్దార్, ఎంపిడిఓ, ఆర్డిఓ కార్యాలయంలో పిర్యాదు చేయాలని చెప్పారు. 2వ రోజు న తేదీ 29వ తేదీన యధావిధిగా గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల్లో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు ఉదయం 8 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతాయని ఆమె చెప్పారు.

# "నిబంధనలకు విరుద్ధంగా ఆధార్ సిబ్బంది చేతివాటం"

- **ఆధార్ కేంద్రాల నిర్వహణపై ఎమ్మెల్యే స్పందించాలి**
- **30 మందికే టోకెన్లు ఇవ్వడం హాస్యాస్పదం బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ : యెర్రా కామేష్**

భద్రాద్రి జిల్లా/ సుజాత నగర్ /డిసెంబర్.28/ అక్షరం న్యూస్‌బీ సుజాతనగర్ మండల కేంద్రంలో అదనంగా ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఉన్న సెంటర్ లో కౌంటర్లు పెంచాలని బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జ్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సుజాతనగర్ మండల కేంద్రంలోని గ్రామీణ వికాస్ బ్యాంక్ లో గల ఆధార్ కేంద్రం వద్ద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులందరూ ఆధార్ సెంటర్లలో పడిగాపులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధార్ లో మార్పులు, చేర్పులు చేయాలంటే కనీస రుసుము 50 రూపాయలు చెల్లిస్తే చాలని, కానీ ఆధార్ సిబ్బంది వంద నుంచి 400 రూపాయల వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. తెల్లవారుజామున ఆధార్ సెంటర్లలో



ప్రజలు క్యూ లైన్ లో నిలుచుంటున్నారని ,ఈ విషయంలో నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పందించాలని డిమాండ్ చేశారు. మండలంలో కేవలం ఒకే ఆధార్ కేంద్రం ఉండటంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని చంటపిల్లాలను తీసుకొని వచ్చి చలిలో పడిగాపులు పడుతున్నారని పేర్కొన్నారు. స్థానికతకు ప్రామాణికం ఆధార్ ఎవరైనా అధికారులు చెప్పారా...? లేకపోతే ఆధార్ తో సంబంధం లేకుండానే ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందుతాయా...? అనే విషయాలైనా జిల్లా అధికారులు ప్రజలకు బాహాటంగా చెప్పాల్సింది ఉందన్నారు. కొంతమంది ఆధార్ తో సంబంధం లేకుండానే అర్హత ఆధారంగా ప్రభుత్వ పథకాలు వస్తాయని చెబుతున్నారని, మరి కొంతమంది కచ్చితంగా ఆధార్లో స్థానికతను సూచించే విధంగా ఫోన్ నెంబర్, పుట్టిన, ఊరు, జిల్లా, రాష్ట్రం తప్పక ఉండాలని చెబుతున్నారని అన్నారు. ఒకవేళ ప్రభుత్వ పథకాలకు ఆధార్ కార్డు ప్రామాణికమైతే తదనుగుణంగా స్థానిక ఎమ్మెల్యే జిల్లా అధికారులు చొరవ తీసుకొని ఆధార్ సెంటర్ లను అదనంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆధార్ సెంటర్లలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మాలోత్ వీరు నాయక్, తాడికమల్ల శ్యామ్, కకెల్లి సన్ని, తాళ్లూరి కళ్యాణ్ రామ్, ఇలసగరం సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## "ప్రజా పాలన" కు విశేష స్పందన

- **గ్రామ సభల్లో దరఖాస్తుల వెల్లువ**
- **ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన అధికారులు**
- **మొదటి రోజు 539 దరఖాస్తులు**

హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 28 (అక్షరం న్యూస్):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమానికి గ్రామాలలో విశేష స్పందన లభిస్తుంది. అర్హులైన ప్రతి ఒక్కరికి అభయ హస్తం పథకం ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు అందించాలనే లక్ష్యంతో గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. మొదటిరోజు మండల పరిధిలోని బొల్లోనిపల్లి, రాంనగర్, గొల్లపల్లి, చంటయ్యపల్లి గ్రామాల్లో నిర్వహించిన" ప్రజా పాలన" లో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మండలంలో నిర్వహించిన గ్రామసభలను ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల పరిశీలించారు. మొదటి రోజు ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించిన గ్రామాల్లో 539 దరఖాస్తులను కాంగ్రెస్ పార్టీ స్వీకరించి ఆన్లైన్లో నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు. మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పథకాలతో పాటు రేషన్ కార్డులు, ఇతర అవసరాల కోసం కూడా వినతిపత్రాలు, ఫిర్యాదులు అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైని అసిస్టెంట్ కలెక్టర్ శ్రద్ధా శుక్ల, నియోజవర్గ స్పెషల్ ఆఫీసర్ డిఆర్డిఓ శ్రీనివాస్, మండల స్పెషల్ ఆఫీసర్ అడిషనల్ డిఆర్డిఏ శ్రీనివాస్ కుమార్, ఎంపీపీ జక్కుల అనిత, జడ్పిటిసి వంగ రవీందర్, ఎమ్మార్వో వెంకట భాస్కర్, ఎంపీడీవో భాస్కర్, ఎంపీఓ నాగరాజు, డిప్యూటీ తహసిల్దార్ వేణు, ఎంఈఓ వెంకటేశ్వర్లు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ నరసింహ, ఏపిఎం దేవానంద్, మెడికల్ ఆఫీసర్ శ్రీనాథ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు పథకాలు ప్రతి పేదవాడికి గ్యారంటీగా అందించేందుకు ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలి :

- **పథకాల అమలులో ఎలాంటి పైరవిలకు తా వుండదు...**
- **అభయ హస్తం దరఖాస్తుల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి...**
- **శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు...**

భద్రాద్రికొత్తగూడెంజిల్లా /కొత్తగూడెం /డిసెంబర్ 28/అక్షరం న్యూస్ :

అర్హులైన లబ్ధిదారులకు గ్యారంటీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందించేందుకు ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టినట్లు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. గురువారం చుంచుపల్లి మండలం, ఎన్ కె నగర్, బదావత్ తండాలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన దరఖాస్తులు ముందస్తుగా ప్రతి ఇంటికి పంపిణీ చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న ఆరు పథకాలు ప్రతి పేదవాడికి గ్యారంటీగా అందించేందుకు ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలతో పేదల స్థితిగతులు మారతాయని అన్నారు. పథకాల అమలులో ఎలాంటి పైరవీలకు తావుండబోదని, ప్రజలు నేరుగా అధికారులను సంప్రదించి తమ అనుమానాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఎనిమిది రోజుల పాటు జరిగే గ్రామ, వార్డు సభలను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమకు కావాల్సిన పథకాన్ని దరఖాస్తు రూపంలో అధికారులకు అందించాలని కోరారు. అభయ హస్తం దరఖాస్తుల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకున్నారని చెప్పారు. ప్రతి ఇంటికి దరఖాస్తు చేరేవిదంగా తగిన ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. స్వీకరించిన దరఖాస్తులపై త్వరితగతిన విచారణ పూర్తిచేసి పథకాలు అమలు చేయాలనీ కోరారు. సర్పంచ్ సుగుణ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో జెడ్పి సీఈవో విద్యాలత, ఎమ్మార్వో కృష్ణ, ఎంపివో సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, అనధికారులు తదితరులు పాల్గొన్నారు..



## కార్మిక వర్గానికి విప్లవ అభినందనలు....

**• విప్లవ కార్మిక సంఘాల జేఏసీ**



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 28/అక్షరం న్యూస్:

గోదావరిఖని తిలక్ నగర్ లోని ఐ ఎఫ్ టి యు కార్యాలయంలో గురువారం విప్లవ కార్మిక సంఘాల జేఏసీ ముఖ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశం కు గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కే విశ్వనాథ్ శ్రామిక శక్తి గోదావరిలోయ బొగ్గు ఘని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.రాములు మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా11డివిజన్లో ఇచ్చిన తీర్పును శిరసా వహిస్తున్నామన్నారు. ఈ తీర్పుకు విప్లవ శ్రేణులు కృంగిపోకుండా కార్మిక వర్గం కోసం ఉత్సాహంతో పని చేస్తామని యావత్ సింగరేణి కార్మిక వర్గం మా పోరాటంలో కలిసి రావాలని విజ్ఞప్తి చేస్తా ఉన్నాం. అట్లాగే సింగరేణి వ్యాప్తంగా ఐన్ టి యూ సి ని 6 డివిజన్లో ఏఐటియుసి ని ఐదు డివిజన్లో గెలిపించడం జరిగింది వారికి విప్లవ కార్మిక సంఘాల జేఏసీ తరపున విప్లవ అభినందనలు తెలియజేశారు. అట్లాగే మేనిఫెస్టో లోని హామీలన్నీ కచ్చితంగా నెరవేర్చాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం గుర్తింపు కార్మిక కార్మిక సంఘం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే నే గద్దె దించే విషయం మీకు తెలుసు. అందుకే మీరు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడం కోసం కృషి చేయాలని లేకపోతే కార్మిక వర్గాన్ని మమేకం చేసి పోరాటాలు చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, ప్రసాద్,రామస్వామీ,సంపత్,మల్లయ్య, బాణయ్య,యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలి... జిఎం రమేష్



శంకరపట్నం/కరీంనగర్/ డిసెంబర్ 28( అక్షరం న్యూస్)

శంకరపట్నం మండల కేంద్రంలో గురువారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ను,బ్రాంచ్ మేనేజర్ నాగేంద్ర ఆధ్వర్యంలో నూతన భవనంలోకి మార్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో టిజిబి జనరల్ మేనేజర్ దేవరకొండ రమేష్, కరీంనగర్ ఆర్ఎం ప్రభుదాస్ హాజరయ్యారు. టిజిబి జనరల్ మేనేజర్ రమేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 427 బ్రాంచీలతో ఖాతాదారులకు సేవలు అందిస్తున్నామని అన్నారు. టీజీబీ సేవలు డిపాజిట్ 1700 కోట్లు,అడ్వాన్స్ 1700 కోట్లతో ఉమ్మడి కరీంనగర్ రీజన్లో విస్తరించిందన్నారు. తెలంగాణలో 28 వేల కోట్ల టర్నోవర్ కార్పొరేట్ బ్యాంకులకు దీటుగా సేవలు అందిస్తున్నామని తెలిపారు. 60% క్రాప్ లోన్,గ్రూప్ లోన్ కేటాయించామని,గోల్డ్ లోన్,హోమ్ లోన్,బిజినెస్ లోన్ అందిస్తామని తెలిపారు. సెంట్రల్,స్టేట్,ఎస్బిఐ స్కీములు కూడా టిజిపి లో అందిస్తున్నామన్నారు. మహిళలకు ఇంట్లో చిరు వ్యాపారులకు పర్సనల్ లోన్ గా 25 వేలకు అందిస్తున్నామని తెలిపారు. బిజినెస్ లోన్ కు భూమి,ఇల్లు తాకట్టు పెట్టేవారని గుర్తు చేశారు. టిజిపి ఖాతాదారులకు బిజినెస్ లోన్ క్రెడిట్ క్యాబిన్ లేకుండా 5-50 లక్షల వరకు అందిస్తున్నామన్నారు. శంకరపట్నం మండలంలో 2014లో టీజీపీ ప్రారంభించి 10 ఏళ్ల కాలంలో 45 వేల కోట్లతో ఖాతాదారుల సహకారంతో బిజినెస్ విస్తరించిందన్నారు. టీజీబీతో బంగారంపై తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తామని, వ్యాపారులు టీజీపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మేనేజర్ భవ్య శ్రీ,అకౌంటెంట్ రేణుక,నరేందర్, ఖాతాదారులు,వ్యాపారవేతలు,సిఏలు,బి ఎల్ వోలు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమం కోసం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు

**• అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ**

**• ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కంట్రోల్ రూమ్ కు సంప్రదించవచ్చు**

పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ -28 అక్షరం న్యూస్ ప్రజాపాలన కార్యక్రమం జిల్లాలో సజావుగా నిర్వహించేందుకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమం నిర్వహణకు సంబంధించి ప్రజలలో ఉండే సందేహాలను నివృత్తి చేసేందుకు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, రెండు షిఫ్టులలో విధులు నిర్వహించేందుకు సిబ్బందిని ఏర్పాటు చేశామని, డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో కంట్రోల్ రూమ్ ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పనిచేస్తుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంపై సందేహాలు , దరఖాస్తులు సమర్పించడంలో సమస్యలు ఉన్నవారు కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 7995070699 ను సంప్రదించాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ముల్కనూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 28 (అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టంపల్లి ఐలయ్య పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత జాతీయ కాంగ్రెస్ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలకు, అభిమానులకు, నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. 1885 డిసెంబర్ 8న బొంబాయిలో 72 మంది తో ఏర్పడ్డ జాతీయ కాంగ్రెస్ పార్టీ నేడు దేశంలోని 140 కోట్ల ప్రజల హృదయాలను గెలుచుకుందన్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రజల్లో జాతీయ భావాన్ని రేకెత్తించి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన పార్టీ కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. 50 ఏళ్ల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ప్రపంచంలో ఒక బలమైన ఆర్థిక పరిపుష్టి గల దేశంగా తీర్చిదిద్దిందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, పొన్నాల మురళి, బొజ్జపూరి అశోక్ ముఖర్జీ, మాడుగుల గోపి, లింగమూర్తి, గజ్జల సురేష్, గుడికందుల రాజు, పోగుల శ్రీకాంత్, మాడుగుల చింటూ, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, డబ్బా శంకర్, బొల్లంపల్లి ప్రకాష్, జాలి ప్రమోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి పంబా ఆరాట్టు ఉత్సవం...



శంకరపట్నం/కరీంనగర్/ డిసెంబర్ 28( అక్షరం న్యూస్)

శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలో గల శ్రీ మత్స్య గిరింద్ర స్వామి దేవాలయ ప్రాంగణ కొలనులో అయ్యప్ప స్వామి పంబా ఆరాట్టు అభిషేకం అయ్యప్ప దేవస్థానం ప్రధానార్చకులు పోలోజు సుమన్ శాస్త్రి కరకమలమలచే ఈ యొక్క అభిషేకం నిర్వహించబడినది. తదనంతరం కేశవపట్నం బస్టాండ్ వద్ద నుంచి స్వామివారిని ఊరేగింపుగా పెైెతుల్లి అనే నృత్యంతో స్వాములంతా కూడా అయ్యప్ప స్వామి దేవాలయం వరకు స్వామివారిని ఊరేగింపడం జరిగినది. ఈ ఊరేగింపులో గురుస్వాములు గాజుల శ్రీనివాస్, చింతం సత్యనారాయణ మరియాల శ్రీనివాస్,చంద్రగుప్త,జయ రాములు,సుధాకర్,రమేష్, మరియు కన్య,కత్తి,గంట స్వాములు పాల్గొనడం జరిగినది. దివ్య శ్రీనివాస్ వాహనాన్ని ప్రత్యేక అలంకరణ చేయడం జరిగినది ప్రముఖ వ్యాపారవేత్తలు తనకు ప్రభాకర్ ఓంకారం, సత్యనారాయణ గ్రామ భక్తులు కూడా పాల్గొనడం జరిగినది.

## నేడు 29న సమ్మక్క జాతర బహిరంగ వేళం



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 28/అక్షరం న్యూస్: పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం జనగాం గ్రామ శివారులోని గోదావరిఖని గోదావరి నది సమీపంలోని సమ్మక్క సారలమ్మ జాతర ఫిబ్రవరి 21 నుండి 24 వరకు నిర్వహించబడును. ఏర్పాట్లలో భాగంగా దుకాణ సముదాయాలు తదితర వాటికి నేడు ఈనెల 29న గోదావరిఖని సారలమ్మ దేవాలయం బి గెస్ట్ హౌస్ సమీపంలో టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించబడునని కార్యనిర్వాహక అధికారి కాంతారెడ్డి,కమిటీ చైర్మన్ పి శ్రీనివాసరెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఔత్సాహికులు గోదావరిఖని కార్యనిర్వాహకనాధికారికార్యాలయంలో టెండర్ దరఖాస్తులు పొందవచ్చునని తెలిపారు.

## ఐఎన్టీయూసీ ని గెలిపించిన ఉద్యోగులకు కృతజ్ఞతలు ఎం.డి.రజాక్



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.28/ అక్షరం న్యూస్‌బీ సింగరేణి వ్యాప్తంగా బుధవారం జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్టీయూసీ కార్మిక సంఘం ఆరు ఏరియాలలో విజయం సాధించేందుకు కృషి చేసి సింగరేణి ఉద్యోగులకు, రెవెన్యూ ,గృహ నిర్మాణ , ఐ అండ్ పీఆర్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు ఎం. డి.రజాక్ కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగూడెం ఏరియా, కార్పొరేట్, ఇల్లందు, మణుగూరు, భూపాలపల్లి, ఆర్.జి త్రీ లలో ఐఎన్టియుసి విజయకేతనం ఎగరవేయడం తో కొత్తగూడెం ఏరియ ఐఎన్టియుసి 1129 - ఏఐటియుసికి 896 కి ఉద్యోగస్తులు ఓట్లు వేయడం జరిగిందని, 233 ఓట్లతో ఐఎన్టియుసి విజయకేతనం ఎగురవేసిందని, కొత్తగూడెం ఏరియా నాయకులు ఎం.డి రజాక్ ఐఎన్టియుసి నాయకులతో ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పి.వి.కే,-5 షాఫ్ట్, జీ.కే.ఓసిపి మరియు జిఎం ఆఫీస్, ఏరియా వర్క్ షాప్ డిపార్ట్మెంట్లలో ఉద్యోగులందరిని కలుసుకొని పేరు పేరునా వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ గెలుపుకు సహకరించిన కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, తూమ్ చౌదరి, నాగేంద్ర త్రివేది , త్యాగరాజన్, శంకర్ నాయక్, చీకటి కార్తిక్ కు రజాక్ మరియు కొత్తగూడెం ఏరియా నాయకులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు :

**ఎస్పీ డా.వినీత్.జి...**



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం /డిసెంబర్ 28/అక్షరం న్యూస్ :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణలో భాగంగా జిల్లాలోని 23 మండలాల్లోని 83 గ్రామాల్లో మరియు 23 మున్సిపాలిటీ వార్డుల్లో మొత్తం 106 కేంద్రాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ డా.వినీత్.జి వెల్లడించారు. మొత్తం 25087 దరఖాస్తులను సంభంధిత అధికారులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. జనవరి 06వ తారీకు వరకు జరిగే ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాటు చేసే కేంద్రాల వద్ద ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీసు శాఖ తరపున అన్ని రకాల భద్రత ఏర్పాట్లను చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.



## ఐఎన్టియుసి విజయానికి కృషి చేసిన త్రిమూర్తులకు ఘన సన్మానం

**• ఆళ్ల మురళి తూము చౌదరి ,నాగేంద్ర త్రివేది ను ఘనంగా సన్మానించిన ఐఎన్టియుసి, కాంగ్రెస్ నాయకులు**

భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ డిసెంబర్.28/ అక్షరం న్యూస్ : సింగరేణి వ్యాప్తంగా బుధవారం జరిగిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్టీయూసీ గెలుపే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు కొత్తగూడెం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి ఐఎన్టీయూసీకి విజయానికి తోడ్పడ్డ త్రిమూర్తులు ఆళ్ల మురళి, తూము చౌదరి ,నాగేంద్ర త్రివేది లను ఐఎన్టియుసి , కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి యూనియన్ కి తగిన న్యాయం చేస్తారని నమ్మకంతో ఐఎన్టీయూసీ విజయానికి కష్టపడి గెలిపించుకోవడం జరిగిందని, దానికి పూర్తిగా కొత్తగూడెంలో ఉన్న త్రిమూర్తులు వారి ఆధ్వర్యంలో ఐ ఎన్ టి సి గెలవడం చాలా సంతోషంగా ఉందని, యూనియన్ ఎన్నికలలో రెవిన్యూ సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీతో సింగరేణి ఇన్చార్జిగా అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సూచనలతో వారు నాలుగు రోజులు కొత్తగూడెంలో ఉంటూ సలహాలు సూచనలు చేస్తూ కొత్తగూడెంలో కాంగ్రెస్ అనుబంధ సంస్థ అయిన ఐఎన్టియుసి విజయకేతనం ఎగరవేయడం జరిగిందని, కార్మికుల పక్షాన ఏ పక్షపాతం లేకుండా ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరేలా కార్మికులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, ప్రతి సమస్యను మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకువెళ్లి నెరవేరుస్తామని వారు అన్నారు. ఈ సందర్భంగా ఐఎన్టిసి గెలుపులో డాక్టర్ శంకర్ నాయక్ ,టిపిసిసి నెంబర్ నాగ సీతారాములు, చీకటి కార్తిక్ కీలక పాత్ర పోషించిన కాంగ్రెస్ నాయకులకు ఐఎన్టియుసి నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ హెడ్ ఓర్ మెన్ రుద్రంపూర్ సంపత్ జలీల్ ,కాంగ్రెస్ మహిళా నాయకురాలు రాజ్యలక్ష్మి, తిలక్ నగర్ యువ నాయకులు విజయ్ ,మల్లేష్ బండ, శశివర్ధన్ రెడ్డి, రంజిత్ ,సంపత్ ,సైమన్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీల దరఖాస్తుకు కుల ఆదాయ సర్టిఫికెట్లు అవసరం లేదు.. మంత్రి పొంగులేటి...



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 28 / అక్షరం న్యూస్ :/ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన అభయ హస్తం ఆరు గ్యారెంటీలకు కుల, ఆదాయ సర్టిఫికెట్లు అవసరం లేదు అని పాలేరు ఎమ్మెల్యే రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు సూచించారు. కొందరు ఆరు గ్యారెంటీలకు కుల ఆదాయం సర్టిఫికెట్లు కూడా అవసరమని మీసేవా తాహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని అవి అవసరం లేదు అని తేల్చి చెప్పారు. అదేవిధంగా ఆరు గ్యారెంటీల దరఖాస్తులు బయట తీసుకోరాదు అని సూచించారు. ఆధార్ కార్డులో ఆంధ్రప్రదేశ్ పేరును మార్చడం సవరణలు చేయాల్సిన అవసరం కూడా లేదు అని చెప్పారు. ఆధార్ రేషన్ కార్డ్ జిరాక్స్ మాత్రమే సమర్పించాలని సూచించారు.

## గోబ్రియ నాయక్ మృతికి దయాకర్ రెడ్డి సంతాపం..



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / దేశం 28 /అక్షరం న్యూస్:/

మండలంలోని కస్నా తండా కి చెందిన తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా రామ్మూర్తి తండ్రి అజ్మీరా గోబ్రియ నాయక్ అనారోగ్యంతో అకాల మరణం పొందారు. ఈ సందర్భంగా కస్నా తండాలోని ఆయన మృతదేహాన్ని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గోబ్రియ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ని ప్రార్థించారు. దయాకర్ రెడ్డి వెంట కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు కళ్ళెం వెంకట రెడ్డి తదితరులున్నారు.

## ఎమ్మెల్యే ఆదిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆలయ కాంట్రాక్టు ఉద్యోగులు...!



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ కాంట్రాక్టు ఉద్యోగులు గురువారం వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి స్వామివారి శేష వస్త్రాన్ని కప్పి, లడ్డు ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు ఉద్యోగులు లక్ష్మీనారాయణ, నారాయణ మధు తదితరులున్నారు.

## అనంత పద్మనాభస్వామిఆ లయానికి చేరిన అయోధ్య అక్షింతలు

- ఇంటింటికి అయోధ్య రాముని పవిత్ర అక్షింతలు



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/డిసెంబర్ 28 (అక్షరం న్యూస్ )

అయోధ్య శ్రీరాముని పవిత్ర అక్షతలు గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామ అనంత పద్మనాభ స్వామిరామాలయానికి చేరుకున్నాయి.ముచ్చర్ల తండా నుంచి భక్తుల శ్రీరామ నామ స్మరణ నడుమ భాజ భజంత్రీలతో గ్రామములోని పురవీధుల గుండా ఊరేగింపుగా అనంత పద్మనాభస్వామిదేవాలయానికి తీసుకొచ్చారు. అక్షింతలను రామలయంలో భద్రపరిచి అర్చకులు వెంకటరమణ ప్రత్యేక పూజలు నిర్వహించారు.జనవరి1నాడు అక్షింతలను గ్రామంలో ప్రతి ఇంటికి అయోధ్య రాముని పవిత్ర అక్షింతలు అందజేయనున్నారు.ఇట్టి కార్యక్రమంలో రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## గుర్తింపు సంఘంగా గెలిచిన ఏఐటియుసి కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- 11 ఏరియాలలో గెలిచిన ఐ ఎన్ టి యు సి,
- ఏ ఐ టి యు సి లు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి.
- చిత్తశుద్ధితో పని చేయాలి.
- కార్మికుల తీర్పును శిరసా వహిస్తాం.
- సిఐటియు అధ్యక్షుడు రాజిరెడ్డి.



గోదావరిఖని ప్రతినిధి /పెద్దపల్లి/ డిసెంబర్ 28/అక్షరం న్యూస్:

వాయిదాల తర్వాత గుర్తింపు సంఘం కు జరిగిన ఎన్నికల్లో కార్మిక వర్గం ఏఐటీయూసీకి పట్టం కట్టిందని ఐఎన్టియుసి, ఏఐటియుసి 11 ఏరియాలలో గెలిచాయని చిత్తశుద్ధితో కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిఐటియు అధ్యక్షుడు రాజారెడ్డి అన్నారు గోదావరిఖని ప్రెస్ క్లబ్బులో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరంతరం కార్మికుల సమస్యల పరిష్కార పోరాటంలో సిఐటియు ఎన్నో ఆందోళనలు చేపట్టిందని యువ ఉద్యోగులు కూడా సిఐటియుకు మద్దతుగా నిలిచారని కార్మికులు ఇచ్చిన తీర్పును శిరసా వహిస్తామని అన్నారు రాబోయే రోజుల్లో మరింత దూకు డుగా పనిచేస్తామని గెలిచిన కార్మిక సంఘాలు నిజాయితీతో చిత్తశుద్ధితో కార్మికులకు ఇచ్చిన మేనిఫెస్టోలోని అంశాలను పరిష్కరించాలని ఆయన కోరారు విలేకరుల సమావేశంలో సిఐటియు నాయకులు మెండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనందకరంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలి

- గొడవలు జరిగితే కఠిన చర్యలు
- కౌన్సిలర్లతో పట్టణ సీఐ ఉపేందర్ సమావేశం



రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ డిసెంబర్ 28 (అక్షరం న్యూస్):

డిసెంబర్ 31 సందర్భంగా సిరిసిల్ల పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తీసుకునే ముందస్తు రక్షణ చర్యలకు ప్రతి ఒక్కరు సంపూర్ణమైన సహాయ సహకారాలు అందించవలసిందిగా పట్టణ సి.ఐ ఉపేందర్ కోరారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో పట్టణ కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 31 రోజు సాయంత్రం నుండి సిరిసిల్ల పట్టణంలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేయడం జరుగుతుందని, మైనర్స్ కి బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరగవచ్చు కావున తల్లిదండ్రులు మైనర్ పిల్లలకి బైకులు ఇవ్వరాదు పట్టుబడితే కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం శబ్ద కాలుష్యం చేయడం, అధిక వేగంతో వాహనాలు నడపడం, ట్రిబుల్ రైడింగ్ చేస్తూ ఇతరులను ఇబ్బంది పెట్టె వారి వాహనాలు సీజ్ చెయడం జరుగుతుంది.డీజే లు నిషేధించడం జరిగింది. డీజేలు సిజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.బహిరంగ ప్రదేశంలో మద్యపానం నిషేధించబడింది. బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

ఈ నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులతో ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షింస్తూ పట్టణ ప్రజలందరికీ పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీ అవార్డు మహిళా అధ్యక్షుల ఎన్నిక



రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ డిసెంబర్ -28 (అక్షరం న్యూస్):

సిరిసిల్ల పట్టణంలో ఆరో వార్డు 18 వ వార్డు 31 వ వార్డు 34వ వార్డు 37వ వార్డు ,వార్డు మహిళా అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది.18వ వార్డు సామల లక్ష్మి, 31వ వ కొడం అరుణ, 34వ వార్డు మార్గం మంజుల, 6వ వార్డు కోడం సుధ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, పట్టణ అధ్యక్షురాలు వెల్మల స్వరూప రెడ్డి, సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు మడుపు శ్రీదేవి పాల్గొన్నారు.



## ఘనంగా కాంగ్రెస్ పార్టీ అవతరణ దినోత్సవం

- పార్టీ జెండా ఎగర వేసిన విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ డిసెంబర్ - (అక్షరం న్యూస్):

కాంగ్రెస్ పార్టీ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో 139 వ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ 138 ఏండ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ దేశంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడడానికి ఏర్పడిందన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ ప్రభుత్వాన్ని గదగడలాడించి, ప్రజాస్వామ్య పంతంగా కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చిందని గుర్తుచేశారు. కారు చీకటి కమ్ముకున్న దేశానికి కరెంటు తెచ్చిందని, రైతాంగ సంక్షేమానికి సాగునీటి రంగంలో అనేక బహుళార్థక ప్రాజెక్టులు నిర్మించిందన్నారు. పేదలకు అన్ని సంక్షేమ పథకాలు ఢిల్లీ నుంచి గల్లీదాకా అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణను కాంగ్రెస్ పార్టీ తీచ్చిందన్నారు. తొమ్మిదిన్నర ఏండ్ల బిఆర్ఎస్ అరాచక పాలనకు తెలంగాణ ప్రజలు చరమగీతం పాడి, ప్రజల కోసం పనిచేసే కాంగ్రెస్ పార్టీకి అధికారం అందించారన్నారు. రాహుల్ గాంధీ చేసిన పాదయాత్ర విజయవంతం కాబడి, దేశ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారన్నారు. అర్హులందరకీ ఆరు గ్యారెంటీలు చేరే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజల కష్ట సుఖల్లో పాలుపంచుకుంటూ ముందుకు సాగుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బండ లాగుడు పోటీలు జరిగే ప్రదేశంలో 144 సెక్షన్ అమల్లో ఉంది



- జిల్లా ఎస్పీ రితిరాజ్

గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెం బర్28/అక్షరం న్యూస్:-మండల పరిధిలో

మల్దకల్ జాతరకు సంబందించి బండ లాగుడు పోటీలు జరిగే ప్రదేశంలో మాత్రమే 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. అనంతరం మల్దకల్ గ్రామం లో జతర ప్రదేశం లో ఎలాంటి ఆంక్షలు లేవు ప్రజలు యదావిధిగా తమ పనులు చేసుకోవచ్చు జిల్లా ఎస్పీ రితిరాజ్ పేర్కొన్నారు.మల్దకల్ శ్రీ శ్రీ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి (తిమ్మప్ప స్వామి) జాతర కు సంబందించి బండ లాగుడు పోటీలు జరిగే ప్రదేశంలో మాత్రమే 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, మిగతా జాతర ప్రదేశంలో మల్దకల్ గ్రామం లో ఏలాంటి ఆంక్షలు లేవని, ప్రజలు యదావిధిగా తమ పనులు చేసుకోవచ్చు అని జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఎవరు కూడా బండ లాగుడు పోటీలు జరిగే ప్రదేశానికి వెళ్లకుండా,అక్కడ గుమికూడ కుండ పోలీస్ వారి సూచనలు పాటించి పోలీస్ వారికి సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

## రేషన్ కార్డులు జారీ చేసిన తర్వాతనే.. ఆరు గ్యారెంటీల పథకం అమలు చేయాలి

- కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించిన బిజెపి కౌన్సిలర్ బోల్గం నాగరాజు గౌడ్



రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ డిసెంబర్ 28 (అక్షరం న్యూస్): రేషన్ కార్డులు జారీ చేసిన తర్వాతనే 6 గ్యారంటీల పథకం అమలు చేయాలని సిరిసిల్ల పట్టణ పదవ వార్డు బిజెపి కౌన్సిలర్ బోల్గం నాగరాజు గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సూచించారు. ఈ సందర్భంగా నాగరాజుగౌడ్ మాట్లాడుతూ ఇదివరకు ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడి నిరంకుషత్వంగా వ్యవహరించి మాలాంటి ప్రశ్నించే ఎంతోమంది నాయకుల పై అక్రమంగా కేసులు పెట్టిందని అన్నారు. ఈ నిరంకుశత్వాన్ని సహించ లేక తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారు. కావున గత బిఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను మీరు ప్రజలకు ఎత్తిచూపుతు ప్రజాపాలన అందించాలని అన్నారు. దీనిలో భాగంగా మీరు అధికారంలోకి వచ్చిన తరువాత 2023 డిసెంబర్ 28 నుండి 2024 జనవరి 6 వరకు ప్రజాపాలన పేరిట మీరు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలు కోసం దరఖాస్తులు తీసుకుంటున్న క్రమంలో క్షేత్రస్థాయిలో ఈ పథకాలు సక్రమంగా అమలు చేయాలంటే వాటికి ఎవరు అర్హులు ఎవరు అనహారులు అని తెలియజేయాలి. అదేవిధంగా గత ప్రభుత్వం రేషన్ కార్డులపై సీలింగ్ విధించి కొత్త రేషన్ కార్డుల అమలు ప్రక్రియను నిలిపివేసింది. ఇప్పుడు ప్రతి గ్రామంలో కనీసం 50 నుంచి 100 వరకు కొత్త రేషన్ కార్డులు అవసరం ఉన్నాయి. కాబట్టి ముందుగా ఈ రేషన్ కార్డులు జారీ చేసిన తర్వాత ఈ ఆరు గ్యారెంటీల పథకం కోసం దరఖాస్తులు తీసుకోవాలని అదేవిధంగా వృద్ధాప్య పెన్షన్ కోసం అర్హత వయసు 57 సంవత్సరాల లేదా 65 సంవత్సరాల స్పష్టంగా తెలియజేయాలి. బీడీ పెన్షన్ కు కట్ ఆఫ్ డేట్ 2014 లేదా 2023 తెలియజేయాలి ఈ విధంగా స్పష్టమైన సమాచారం ఇచ్చిన తర్వాత దరఖాస్తు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

## ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన మునిసిపల్ చైర్మన్ జి చిన్న దేవన్న



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/డిసెంబర్28/అక్షరం న్యూస్:-మండల పరిధిలో

జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ పురపాలక సంఘం నందు 19వ వార్డు ప్రజాపాలన కార్యక్రమాన్ని పురపాలక సంఘం ఆవరణం హాల్ నందు ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన మునిసిపల్ చైర్మన్ జి చిన్న దేవన్న మరియు కమిషనర్ నిత్యానంద్. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ ఎరుకల వెంకటేష్,బీఅర్ఏస్ నాయకులు ఆంజనేయులు,ఖాజా మొయినుద్దీన్,చాకలి హుస్సేన్,నేశ వెంకటేష్, మేనేజర్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలిగిస్తుంది ఎమ్మెల్యే విజయ రమణారావు



ఓదెల/పెద్దపల్లి డిసెంబర్ 28(అక్షరం న్యూస్)

ఓదెల మండల కేంద్రంలో సిద్ధి వినాయక యూత్ ఆధ్వర్యంలో సెటిల్ టోర్నమెంట్ ప్రారంభించారుఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై షటిల్ టోర్నమెంట్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు శాలువాలతో ఘనంగా సన్మానించారు అనంతరం ఎమ్మెల్యే విజయ మాట్లాడుతూ గ్రామాలలో క్రీడల వల్ల స్నేహపూర్వక సంబంధాలు ఏర్పడతాయని క్రీడా అనేది మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందని క్రీడనిర్వాహనతో యువతలో మంచి మార్పుకు నాంది పలుకుతుందని క్రీడలలో గెలుపు ఓటములు సహజమని దీనిని యువత అలవర్చుకోవాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రకాశరావు అంతటి అన్నయ్య దామోదర్ రావు ఎంపీటీసీ బోడ కుంట లక్ష్మీ చిన్నస్వామి మాజీ ఎంపిటిసి లు బోడ కుంట శంకర్ బోడ కుంట రాజన్న కాంగ్రెస్ నాయకులు చీకట్ల మొండయ్య చింతం కుమారస్వామి తీర్థాల వీరయ్య నాగపురి రవి గడి గోప్పుల సంతోష్ అప్పని కుమారస్వామి రామునేని స్వామి ఎండి సర్వర్.మీనుగు సంతోష్ క్యాతం వెంకన్న గడి గోప్పుల నరేష్ బుద్దే రవి రాచర్ల రమేష్ ఓదెలు కొండ్ర లక్ష్మణ్ రాచర్ల ప్రభాకర్ రాచర్ల రాకేష్ తాళ్లపల్లి సునీల్ మార్క శ్రీకాంత్ అసంశెట్టి కృష్ణ ఇందుర్తి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## బైరాగిగూడలో ప్రజాపాలన కార్యక్రమం




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 28/ అక్షరం న్యూస్ : ప్రజలు ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటో వార్డు కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ అన్నారు. బైరాగిగూడ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని స్థానిక కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర, డిఈ యాదయ్య, ఏఈ రాజు, విద్యుత్ ఏఈ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మీబాయి, శాంతి దేవి, కృష్ణ, సాగర్, నాగిరెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకోవాలి : కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 28/ అక్షరం న్యూస్**

ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగించుకునేందుకు ప్రజపాలన కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని నార్సింగ్ మున్సిపాలిటీ కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి అన్నారు. ఖానాపూర్ లో ప్రజా పాలన ప్రోగ్రాంలో కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి నార్సింగి మున్సిపాలిటీల ప్రధాన కార్యదర్శి పెద్దపల్లి కిషన్ తో కలిసి పాల్గొన్నార. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రజలు తమ దరఖాస్తులను ప్రజాపాలన కార్యక్రమంలో అందించాలని సూచించారు.

# ఘనంగా కాంగ్రెస్‌పార్టీ ఆవిర్భావ దినోత్సవం



కరీంనగర్, తిమ్మాపూర్ డిసెంబర్ 28 (అక్షరం న్యూస్)

కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణా రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవాన్ని రామక్రిష్ణకాలనీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తిమ్మాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పొలం మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రమణారెడ్డి హాజరై మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం కోసం పార్టీలో ఎందరో మహానుభావులు శ్రమించారని, గాంధీ నెహ్రూ నాయకత్వంలో దేశవ్యాప్త ఉద్యమాలు నిర్వహించి ఆంగ్లేయులను తరిమి కొట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. దేశంలో 49 ఏళ్ల అధికారంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అందించిందని ప్రజలకు వివరించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతోమంది ఆత్మబలిదానాలు చేసుకుంటుండగా తల్లుల కడుపుకోతను చూడలేక తల్లి సోనియమ్మ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు.వచ్చిన తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనుడు కెసిఆర్ అని విమర్శించారు.రాష్ట్రంలో కేసీఆర్ నియంతృత్వ పాలనకు ప్రజలు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని, తల్లి సోనియమ్మ ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు.గురువారం నుంచి జనవరి 6 వరకు గ్రామాలలో ప్రజల వద్దకే ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించి అభయాహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ చేపట్టడం జరుగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలను అందించడం జరుగుతుందని తెలిపారు.గ్రామాలలో ప్రతిపక్ష నాయకులు రైతు భరోసా పథకం పై దృశ్య ప్రచారం చేస్తున్నారని, కొంత ఆలస్యమైనా రైతులకు రైతు బంధు పథకం డబ్బులు అకౌంట్లో జమవుతాయని ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు.బీఆర్ఎస్ పార్టీ నాయకులు అధికారం కోల్పోవడంతో మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఏద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాచర్ల అంజయ్య గౌడ్, కొమ్మెర మల్లారెడ్డి, కొండల్ రావు, కొత్త తిరుపతి రెడ్డి, కొత్త రాజిరెడ్డి, బుధరాపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఏఐటియుసి గేలుపుతో ఆర్కేపిలో విజయోత్సవ ర్యాలీ

- సిపిఐ నాయకులు కలవేన శంకర్,రామడుగు లక్ష్మణ్ ప్రసంగం



మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,డిసెంబరు28,(అక్షరం న్యూస్):సింగరేణి బొగ్గు సంస్థలో ఏడవ దఫా ఈ సారి చేపట్టిన ఎన్నికల్లో ఏఐటీయూసీ కార్మికుల గుర్తింపు సంఘంగా ఎన్నికైన దృష్ట్యా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గురువారం రాత్రి ఆర్కే ఒకటి ప్రాంతం నుంచి శ్రీ కోదండ రామాలయం సూపర్ బజాజ్ చౌరస్తా బి జూన్ వరకు వివిధ కాలనీలో ఆరోజు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఆ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్,జిల్లా జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ లు హాజరై మాట్లాడారు.అయితే సింగరేణిలో జరిగినటువంటి ఎలక్షన్లలో గుర్తింపు కార్మిక సంఘంగా ఏఐటీయూసిని అధిక మెజార్టీతో గెలిపించిన దృష్ట్యా ఆ విజయాన్ని కార్మికుల విజయంగా పరిగణిస్తూ స్వర్గీయ కామ్రేడ్ అబ్రహంకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు.కార్మికులు ఇచ్చిన తీర్పును శిరసావవిస్తూ..భవిష్యత్తులో సింగరేణి కార్మికులకు ఇచ్చినటువంటి హామీలను త్వరితగతిన అమలు చేసే దిశగా ఆ కార్మిక సంఘం ముందుకు కొనసాగుతుందని మెనీపేస్టులో ఇచ్చిన హామీలు దశల వారీగా అమలు చేస్తామన్నారు.ఆ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్,జిల్లా సమితి సభ్యులు నక్క వెంకట్ స్వామి,సిపిఐ నాయకులు కుక్క దేవానంద్,మాధవ్ శంకర్,మల్లారెడ్డి,ముతుకుల రాజు,అన్నం శ్రీనివాస్,గుమాస్ మల్లేష,ఏఐటియుసి నాయకులు సుర్మిల వినయ్,చీర్ల ముకుంద రెడ్డి,సంపత్,చిలువేరు హరీష్,గోవిందుల రమేష్,బోయబోతుల కొండయ్య,తోకల రాజన్న,మామిడి గోపి,మారుపెల్లి రవి,జంగాపల్లి సత్యనారాయణ,తోకల రాజన్న,పోతార్ల రాములు,గుడిసెల గురువయ్య,చిరంజీవి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మెన్ రేఖాయాదగిరి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 28/ అక్షరం న్యూస్

ప్రజలు ప్రజా పాలన కార్యక్రమాన్ని వినియోగించుకొని దరఖాస్తులు చేసుకోవాలని నాయకులు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని వట్టినాగులపల్లి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ చైర్మెన్ రేఖాయాదగిరి, బ్యాగరి విష్ణు, గ్రామ అధ్యక్షుడు పర్వేద రాజు, ఉపాధ్యక్షుడు బక్కని సాయి కుమార్, విక్రమ్, రాజు, సామ్సన్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్స వ వేడుకలు

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 28/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురు వారం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆ దేశాల మేరకు కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు అజర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవ వేడుక లను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాం గ్రెస్ జెండా ఎగురవేశారు. అనంతరం పట్ట ణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గయాజోద్దీన్, కాంగ్రెస్ నేత లు రఫిక్, నాగం గోపిక్రిష్ణ, కుర్మ సాయిబా బా, వినోద్ గౌడ్, అరుణ, విద్యాసాగర్, షేక వత్ అలీ, చుక్క ప్రసాద్, ప్రశాంత్, నగేష్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రజాపాలనను సద్వినియోగించుకోవాలి : ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 28/ అక్షరం న్యూస్ : ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగించుకొని పథకాలను అందిపుచ్చుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ కోకాపేట్ 5 వ వార్డ్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేశారు. ప్రజా పాలన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆరుగారంటీలకు ప్రజలందరూ దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం ద్వారా చేగురే లబ్ధి పొందాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో చైర్మన్ రేఖ యాదగిరి, కౌన్సిలర్ జి శివా రెడ్డి, రవి అప్ప, ప్రభాకర్, సునీల్, హరీష్, కమిషనర్ సురేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ వెంకటేశ్ యాదవ్, కౌన్సిలర్లు దుర్గేష్ యాదవ్, మండల ప్రెసిడెంట్ నరసింహ, బిఆర్ఎస్ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగించుకోవాలి : కౌన్సిలర్ ఉషారాణి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 28/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని సద్వినియోగించుకోవాలని 17 వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. గురువారం కౌన్సిలర్ ఆధ్వర్యంలో మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు చేయూత పథకాల కోసం దరఖాస్తులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ మంజుల, అంగన్వాడీ టీచర్స్ రాణి, సుకన్య, ఆర్ పి సోనీ సూపర్వైజర్ జనార్దన్ రెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర స్థాయి నేతల సమావేశం



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 28/అక్షరం న్యూస్:**

హైదరాబాద్ నగరంలో గు రువారం జరిగిన బిజెపి రాష్ట్ర స్థాయి నేత ల సమావేశంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ బి జెపి నేత వడ్డేపల్లి సుభాష్ రెడ్డి పాల్గొన్నా రు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కేం ద్ర హెూమ్ మంత్రి అమిత్ షా హాజరయ్యా రు. ఈ సమావేశంలో రానున్న పార్లమెంట్ ఎన్నికలపై సుదీర్ఘంగాచర్చించి, పార్టీ నేతల కు దిశా నిర్దేశం చేశారు రానున్న పార్లమెం టు ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిచేలా పార్టీ నేతలు కృషి చేయాలని అమిత్ షా ఆదేశించారని వడ్డేపల్లి సుభాష్ రెడ్డి తెలి పారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ మాజీ ఎ మ్మెల్యే, కామారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురా లు అరుణ తార, జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి ఇన్చార్జి మహిపాల్ రెడ్డి, పార్లమెం ట్ కన్వీనర్ మహేష్ తదితరులు పాల్గొ న్నారు.

# పీఎన్‌టీ కాలనీ లో రేషన్ కార్డుల దరఖాస్తుల కార్యక్రమం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 28/ అక్షరం న్యూస్ : బండ్ల గూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజలకు రేషన్ కార్డులు మంజూరయ్యేలా చూడాలని ఏడవ డివిజన్ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు.గురువారం కార్పోరేషన్ లోని 7వ వార్డ్ పీఎన్‌టీ కాలనీ ఆలం ఫిర్ మజిద్ వద్ద నూతన రేషన్ కార్డుల దరఖాస్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ మాట్లాడుతూ అర్హులు తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

# ప్రజా పాలన కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**తొలిరోజు ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలోని 4 మండలాల్లో 3749 దరఖాస్తుల స్వీకరణ**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 28/అక్షరం న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన కార్య క్రమంలో భాగంగా 6 గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణను గురువారం కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఎల్లారెడ్డి పట్టణంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరిస్తున్న తీరును ప్రజల ను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వారికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. మొదటిరోజు మండలంలోని 4 గ్రామ పం చాయతీలతో పాటు 12 మున్సిపల్ వార్డుల్లో దరఖాస్తులను స్వీకరించినట్లు ఆర్డీవో ప్రభాకర్ తెలిపారు. మొత్తంగా తొలిరోజు 786 ప్రజాపాలన పథకం కింద దరఖాస్తు లు అందాయన్నారు. ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలోని గాంధారి లింగంపేట్ నాగిరెడ్డిపేట్ ఎల్లారెడ్డి మండలాల్లో కలిపి 3749 దరఖాస్తులు వచ్చాయన్నారు. గాంధారి మండ లంలోని 4 గ్రామపంచాయతీలో 14 38 దరఖాస్తులు రాగా, లింగంపేట్ మండలంలో ని 3 గ్రామ పంచాయతీలలో 1122, నాగిరె డ్డిపేట మండలంలోని మూడు గ్రామ పం చాయతీలలో 403, ఎల్లారెడ్డి మండలంలో ని 4 గ్రామాలతో పాటు 12 మున్సిపల్ వా ర్డుల్లో కలిపి 786 దరఖాస్తులు వచ్చినట్లు ఆర్డీవో తెలిపారు. ఈ ప్రజాపాలన కార్య క్రమంలో ఆయా మండలాలోని గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజల నుం డి దరఖాస్తుల స్వీకరించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మే నేజర్ వాసంతి, రెవెన్యూ అధికారులు, కౌ న్సిలర్లు, ఎంపీఓ ప్రకాష్, ఈజీఎస్ ఏపిఓ వినోద్, సర్పంచులు, పంచాయతీ కార్యద ర్శులు, సంబంధిత శాఖల అధికారులు పా ల్గొన్నారు.

# జిపిఎఫ్ సమస్యలు పరిష్కరించండి

**టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు**



రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ డిసెంబర్– 28 అక్షరం న్యూస్):

ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి రాజన్న సిరిసిల్ల జిల్లాకి జెడ్పి జిపిఎఫ్ అకౌంట్ ల వివరాలు పంపి నెలలు కావస్తున్నా,ఇప్పటివరకు ఉపాధ్యాయుల జిపిఎఫ్ వివరాలు అప్డేట్ కాలేదని అన్నారు. ఈ సందర్భముగా జడ్పీ సీఈవో గౌతం రెడ్డికి సమస్యల మీద ప్రాతినిథ్యం చేశారు.కుటుంబ అవసరాల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న లోన్ లు మరియు పార్ట్ ఫైనల్ చెల్లింపులు ఇప్పటి వరకు కొత్త జిల్లా నుండి చెల్లించబడలేదని అన్నారు. దీనివలన ఉపాధ్యాయులు ఆర్థిక సమస్యలు ఎదుర్కుంటున్నారని అన్నారు.

కరీంనగర్ నుండి వేరు పడిన జగిత్యాల, పెద్దపల్లి,జిల్లాలలో అకౌంట్ ల వివరాలని పూర్తిగా ఆన్లైన్ చేశారని,ఆర్థిక చెల్లింపులు జరుగుతున్నవని అన్నారు. బదిలీల కారణముగా ఇతర జిల్లాలకు బదిలీ చెందిన ఉపాధ్యాయుల వివరాలను తక్షణమే ఆయా జిల్లాలకు పంపించాలని,అకౌంట్ వివరాలని ఆన్లైన్ చేయాలని,లోన్ లు, పాక్షిక మినహాయింపు లని తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు పురుషోత్తం,నాయకులు జగిత్యాల శ్రీనివాస్,సతీష్ బాబు,రవి,రమేష్,అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమానికి విశేష స్పందన

**- దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులు**



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 28, అక్షరం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. గురువారం పట్టణంలోని పద్మనాయక కల్యాణ మండపం లో రెండు మూడవ వార్డులకు చెందిన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులు స్వీకరించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, మహిళలకు, సహకరిస్తూ ప్రజా పాలన పత్రాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందించగా లబ్ధిదారులు వార్డు అధికారులకు అందించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల వద్దకు పాలనను తీసుకువచ్చి వారికి అండగా నిలిచేందుకు గ్రామీణ స్థాయి నుండి దరఖాస్తులు స్వీకరిస్తుందని సంబంధిత అధికారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దరఖాస్తులను పూర్తి చేసే విధంగా సహకరిస్తూ స్వీకరిస్తున్నారని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను సంబందిత అధికారులు స్వీకరించి వారికి రిసిప్ట్ కాపీలను అందిస్తున్నారని, వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ గౌడ్,జెడ్పిటిసి మినపాల స్వరూప ప్రకాష్ రావు, వార్డు కౌన్సిలర్లు మమ్మద్ నిషాద్ రఫీక్, గాజుల లక్ష్మి రాయమల్లు, ఊట్ల వరప్రదీప్, దున్నపోతుల రాజయ్య హనుమాల అరుణ బాబురావు, స్పెషల్ ఆఫీసర్ భాస్కర చారి, ఏ.ఈ. శంకర్,అంగన్వాడి టీచర్లు, ఏ,ఎన్,ఎం.లు ఆశ వర్కర్లు మున్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

# కోవిడ్ నివారణ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 28/అక్షరం న్యూస్:** ఆర్ జి-1,జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ఆదేశాల మేరకు సింగరేణి వైద్య ఆరోగ్యశాఖ వారు, అడిషనల్ సీఎం ఓ డాక్టర్ ఆర్ కిరణ్ రాజ్ సింగరేణి ఏరియా హాస్పిటల్ ఆధ్వర్యంలో గురువారం కోవిడ్ నివారణ తీసుకోవలసిన ఆరోగ్య సంరక్షణ జాగ్రత్తల"గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఆర్ జి-1 ఏరియా ఆరోగ్య అధికారి డాక్టర్ ఎన్ సుమన్ జీడికే 2 ఇంక్లైట్ గనిలో ఉద్యోగులందరికీ వివరిస్తూ,కోవిడ్ ద్వారా వ్యాపించే వ్యాధులను గురించి వివరించారు. అలాగే దాని నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను కార్మికులందరికీ తెలియజేశారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే సకాలంలో గుర్తించి వైద్యులను సంప్రదించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో డి. వెంకటేశ్వర్లు గని మేనేజర్,జి కుమారా స్వామి షిఫ్ట్ ఇంఛార్జి డి. గణేష్ వెల్ఫేర్ ఆఫీసర్, జీడికే 2 ఇంక్లైన్ సెకండ్ షిఫ్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా

**.... జెడ్పీ సి.ఈ.ఓ. శ్రీనివాస్**

**పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్ -28 అక్షరం న్యూస్:** డిసెంబర్ 29న శుక్రవారం రోజున రామగుండం ఎన్.టి.పి.సి. మిలీనియం హాల్ నందు నిర్వహించదలచిన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా వేసినట్లు జెడ్పీ సి.ఈ.ఓ. శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం ప్రజా పాలన కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నందున ఇట్టి సమావేశం వాయిదా వేసినట్లు, తదుపరి తేదీ తెలియజేయడం జరుగుతుందని జెడ్పీ సి.ఈ.ఓ. శ్రీనివాస్ ఆ ప్రకటనలో తెలిపారు.

# వికసిత్ భారత్ సంకల్ప యాత్ర..



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 28, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ మండలంలోని నర్సయ్య పల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ పథకాల సమా చారాన్ని ప్రజలకు తెలియజేసేలా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పథకాల ప్రయో జనాలు, ప్రధాని మోడీ హామీలపై ప్రచారం చేసే వాహనం గ్రామ పంచాయతీకి చేరుకోగా, కేంద్ర ప్రభుత్వ పథ కాలకు సంబంధించిన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. పోస్టు ఆఫీసు సూపరింటెండెంట్ పసునూరి ప్రభాకర్, ఇన్స్పెక్టర్ పోస్టు నరేష్ అరికాల, పోస్టుమాస్టర్ కొండర శ్రీధర్, బ్రాంచి పోస్టు మాస్టర్ రాజా రత్నం మాట్లాడుతూ గ్రామస్థాయిలో పోస్టాఫీస్ ద్వారా అందించే వివిధ పథకాలను వివరించారు. సంకల్ప్ యాత్రలో భారత దేశ తపాలా శాఖ సంబంధించిన వివిధ స్కీము లు, సేవల ను వివరించారు, ఆర్డీ, ఎసీ, ఎస్.ఎస్.ఏ,టీ.డీ, ఎంఎస్ఎస్సీ, ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంకు ద్వారా జరిగే డిజిటల్ వాదేవీలు, ఆధార్ అప్డేషన్, పీ.ఎం కిసాన్ డబ్బులు, ఎన్ ఆర్ ఈజీ ఎస్ డబ్బులు పోస్ట్ ఆఫీస్ ద్వారా పొందడం, వినియోగదారులు లబ్ది పొందే పథకాలు, సేవలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో మెయిల్ ఓవర్ సీయర్ సత్యనారాయణ, బీపీఎంలు, ఏబీపీఎంలు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మెన్ రేఖాయాదగిరి




**ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు: విష్ణువర్ధన్.**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 28/ అక్షరం న్యూస్ :** ప్రజలు ప్రజా పాలన కార్యక్రమాన్ని వినియోగించుకొని దరఖాస్తులు చేసుకోవాలని నార్సింగి మున్సిపల్ చైర్మెన్ రేఖాయాదగిరి, బ్యాగరి విష్ణు వర్ధన్ , సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని వట్టినాగులపల్లి నిర్వహించారు. ప్రజల ఇబ్బందులను తెలుసుకోని వాటిని పరిష్కరించేందుకు తమవంతు చర్యలు తీసుకుంటున్నామని నార్సింగి మున్సిపల్ వట్టినాగులపల్లి కంటెస్టెడ్ కౌన్సిలర్ బ్యాగరి విష్ణువర్ధన్ తెలిపారు. వట్టినాగులపల్లి గ్రామంలో రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభం ఉండడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ప్రయాణించేందుకు సైతం వీలు లేకుండాపోయిందన్నారు. రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంబం ఉండడంతో ప్రజలు రాత్రి సమయంలో ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఇదే విషయమై విద్యుత్ అధికారులతో చర్చించి రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంబాన్ని తొలగించాలని కోరానన్నారు. ఈ మేరకు గురువారం ఈ

## తుర్కపల్లి లో ప్రజా పరిపాలన ప్రారంభం



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-28(అక్షరం న్యూస్):** ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు మరియు చేయూత పథకముల కొరకు దరఖాస్తులను అధికారుల ఆధ్వర్యంలో తీసుకున్నారు. అన్ని రకాల శాఖల అధికారులు వారికి ఇచ్చిన శాఖ పరమైన విధులు నిర్వర్తించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాసోల్లా పద్మ -దుర్గాప్రసాద్, ఆర్డిఓ ఆనంద్ కుమార్, ఎంపీడీవో మేడం రమాదేవి, ఉపసర్పంచ్ కృష్ణ వేణి -బాలకృష్ణ,గ్రామ కార్యదర్శి, మాజి సర్పంచ్ మిర్యాల్ శ్రీనివాస్, నాయకులు జోగెల్లి నాగరాజు,కర్రోల్ల నర్సయ్య,కర్రోల్ల బాలయ్య మరియు వార్డు మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-28(అక్షరం న్యూస్):** మొర్రాయిపల్లె గ్రామానికి చెందిన మల్లారాపు నారాయణ రెడ్డి కుమారుడు నిశ్చితార్థ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుండం నర్సయ్య ,సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి ,బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భోంపెల్లి సురేందర్ రావు మాజీ ఏ ఎం సి చైర్మన్ అంజన్ రావు , జిల్లా బీ సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి , సీతక్క చిత్ర పటాలకు క్షీరాభిషేకం



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ డిసెంబర్ 28 (అక్షరం న్యూస్) :** గంగారం మండలం, దుబ్బగూడెం గ్రామ ప్రజలు, ఉద్యోగస్తులు అందరు కలిసి ఈ రోజున 6 గ్యారంటీ పథకాలకు శ్రీకారం చుట్ట బోతున్న శుభ సందర్భంగా అదేవిదంగా తెలంగాణ ఉద్యోగస్తుల తల్లితండ్రులకు పెన్షన్ అవకాశం, ప్రభుత్వ ఉద్యోగస్తులకు పెన్షన్ పాలసీ ని సిపియస్ నుంచి ఓపియస్ మార్త మని ఇచ్చిన హామీ మేరకు,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి, మన పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు సీతక్క గారికి ధన్యవాదాలు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో దుబ్బగూడెం గ్రామ పెద్దలు జనగాం లక్ష్మీనారాయణ బండి సుధాకర్ సభ్యులు ఏటియఫ్, రాష్ట్ర ప్రతినిది మొదలగు వారు పాల్గొనడం జరిగింది.

## మహా పాదయాత్రతో అయ్యప్పస్వామి దర్శించుకున్న భక్తులకు సన్మానం



**జ్యోతి నగర్ డిసెంబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** అయ్యప్ప స్వామి మాల ధారణ తో శబరిమలై స్వామి సన్నిధానానికి మహాపాదయాత్రతో వెళ్లి దర్శించుకున్న భక్తులకు శ్రీ సీతారామచంద్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఎఫ్ సి ఐ గౌతమి నగర్ ఘనంగా సన్మానించారు. గౌతమి నగర్ కాలనీలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిపిన సన్మాన కార్యక్రమంలో గురుస్వామి భద్రయ్య మాట్లాడుతూ గోదావరిఖని నుండి మహా పాదయాత్ర తో మాలాధారణ భక్తులు తరలి వెళ్లి దర్శించుకోవడం గొప్ప కార్యక్రమం అని అన్నారు ఈ సందర్భంగా అరికటి రంజిత్ బంగారు రామచంద్రం తిరుమల సాయికుమార్ లను సన్మానించారు ఈ కార్యక్రమంలో సీతారామ స్వచ్ఛంద సంస్థ మాతంగి శివకుమార్ సిరిమువ్వ కల్చరల్ ఇంజమ్మ సాంబశివరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రమోహన్ చందా తో పాటు కోదాటి వినోద్ కుమార్ మిట్టపల్లి అశోక్ శ్యామ్ సాంబయ్య సురేందర్ సదానందం తదితరులు పాల్గొన్నారు

## ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తుల వెల్లువ.. పోటెత్తిన జనం



**జ్యోతి నగర్ డిసెంబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీల పథకం అమలు కోసం గురువారం ప్రారంభించిన ప్రజా పాలన కార్యక్రమంలో పలు డివిజన్లో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి లబ్ధిదారులు భారీ ఎత్తున వచ్చి దరఖాస్తులు అందజేశారు,. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తొలి రోజు ప్రారంభించిన కార్యక్రమంలో రెండవ డివిజన్ లో పీకే రామయ్య కాలనీ సెంటర్,. మూడో డివిజన్ లో అంబేద్కర్ భవన్ ఐదవ డివిజన్ లో అంబేద్కర్ భవన వద్ద జరిగిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి మహిళలు కాలనీవాసులు ఉదయం 8 గంటల నుండి భారీ ఎత్తున తరలివచ్చి దరఖాస్తులకు ఇవ్వడానికి లైన్ లో నిలుచున్నారు2వ.,3వ డివిజన్లో ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు కొనసాగా5వ డివిజన్లో మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు కొనసాగింది ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మి పథకం రైతు భరోసా పథకం గృహ జ్యోతి పథకం, ఇందిరమ్మ ఇండ్ల పథకం చేయూత పథకం 6 పథకాల కోసం దరఖాస్తులను అందజేశారు లబ్ధిదారులు భారీ సంఖ్యలో రావడంతో ఉదయం నుండి సాయంత్రం వరకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా రెండవ డివిజన్లో1178 దరఖాస్తులు అందాయని కార్పొరేటర్ ఎన్ వి రమణారెడ్డి తెలిపారు మూడవ డివిజన్ కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్ ఐదవ డివిజన్ కార్పొరేటర్ కృష్ణవేణి పాల్గొనగా రామగుండం తాసిల్దార్, రామగుండం వ్యవసాయ అధికారి ఇన్చార్జిలుగా కొనసాగారు ఎన్ టి పి సి ఎస్ ఐ లు జీవన్, చక్రపాణి లు ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ వద్ద భారీ బందోబస్తును నిర్వహించారు

## విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ వితరణ




**జఫర్ గడ్, డిసెంబర్28, అక్షరంన్యూస్ :** మండలంలోని కునూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 1992- 93 పూర్వ విద్యార్థులు స్పోర్ట్స్ యూనిఫామ్ ను బహుకరించారు.ఇటీవల ఆత్మీయ సమ్మేళనంలో వారు ప్రకటించిన విధంగా 6,7,8 తరగతుల 100 మంది విద్యార్థులకు టీ షర్ట్, ట్రాక్ ప్యాంట్లు అందజేశారు.40 వేల రూపాయల విలువ గల స్పోర్ట్స్ యూనిఫామ్ విరాళం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్వేజ్, ఎస్ఎంసి చైర్మన్ ఎల్లా చారి సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పల్లె శ్రీనివాస్ రెడ్డి,వీరస్వామి,దాత రాజిరెడ్డి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు,రవి, గిరిజ, ప్రభాకర్, వేణు,సిరాజ్,కరుణశ్రీ, శంకర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియను పూర్తి చేయాలి..




**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 28/అక్షరం న్యూస్:** గత ప్రభుత్వ హయాంలో 2022లో వెలువడిన కానిస్టేబుల్ నోటిఫికేషన్ నియామకాలకు ఎంపికైన అభ్యర్థులకు వెంటనే మెడికల్ టెస్టులు నిర్వహించి, ట్రెయినింగ్ ప్రక్రియ చేపట్టాలని కానిస్టేబుల్ అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు. ఉద్యోగాలు పొంది ఆరు నెలలు గడుస్తున్నా పలు కారణాల రీత్యా నియామక ప్రక్రియ పూర్తి కావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం గోదావరిఖని జవహర్‌లాల్ స్టేడియంలో ప్ల కార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 16,574 ఉద్యోగాలకు నోటిఫికేషన్ వెలువడగా రామగుండం కమిషనరేట్ పరిధిలో పలు సర్వీసులకు సంబంధించిన 750 మంది ఉద్యోగాలు సాధించారు. సర్టిఫికేషన్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయి ఆరు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ మెడికల్ పరీక్ష, ట్రెయినింగ్ ప్రక్రియ పూర్తి కాలేదు. ఈ నియామకాలకు సంబంధించి తలెత్తిన కొన్ని న్యాయ వివాదాలపై ప్రస్తుత ప్రభుత్వం చర్యలు చేపట్టి సమస్యను త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. జనాభా దామాషా ప్రకారం ఉద్యోగాలు కల్పించాలన్న ఉద్దేశంతోప్రభుత్వం జీవో నెం. 46 ప్రకారం చేపట్టిన ఈ నియామకాల్లో అన్ని జిల్లాల అభ్యర్థులకు సమన్యాయం జరిగిందని వారు వెల్లడించారు. మారు మూల జిల్లాల అభ్యర్థుల కు సైతం ఉద్యోగాలు వచ్చాయని పేర్కొన్నారు.కొన్ని జిల్లాల అభ్యర్థులు మాత్రం జీవో 46ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నియామక ప్రక్రియను అడ్డుకునేలా చూస్తున్నారన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి జీవో46కు సంబంధించిన అంశాలను పరిశీలించి అందరికీ న్యాయం జరిగేలా చర్య తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రఘు,వినోద్, వివేక్,అజయ్,రియాజ్,తదితరులు పాల్గొన్నారు.

## క్యాతనపల్లిలోని 2వ వార్డులో అభయ హస్తం-ప్రజాపాలన ప్రారంభం

- ఈ నేల28 నుంచి జనవరి6 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు



**మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,డిసెంబరు28, (అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం- ప్రజాపాలన కార్యక్రమం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో గల రెండవవార్డులో గురువారం నిర్వహించారు.ఆ వార్డు కౌన్సిలర్ పుల్లూరి సుధాకర్ ఆధ్వర్యంలో ఆరోజు సంబంధిత అధికారులు,ప్రజలతో కలిసి రిబ్బన్ కట్ చేసి సంబంధిత కార్యక్రమంను ప్రారంభించారు.ఆ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ ఎస్ఐ బి.రాజశేఖర్ ముఖ్యఅతిథిగా చేరుకొని ప్రజలకు దరఖాస్తులు అందజేశారు.ఆ సందర్భంగా కౌన్సిలర్ పుల్లూరు సుధాకర్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయ హస్తం ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకోవాలని ఈనెల 28 నుంచి వచ్చే ఏడాది జనవరి 6వతేదీ వరకు ఆ దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు.ఆ కార్యక్రమంలో వార్డు స్పెషల్ ఆఫీసర్ ప్రసన్న కుమార్,ఆర్పి ముంతాజ్,అంగన్వాడి టీచర్ జ్యోతి,ఆశ కార్యకర్త వెంకటలక్ష్మి,హెూంగార్డు సునీల్,మాజీ ఎంపీటీసీ పుల్లూరు కళ్యాణ్,వార్డు నాయకులు వెంకటేష్, సతీష్,నరేష్,రవి,మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకంతో డీజిల్ పై భారం

- ప్రైవేటు బస్సుల యాజమాన్యం గగ్గోలు
- సమస్యలు పరిష్కరించకపోతే జనవరి 5 నుండి బస్సులు నిలిపివేస్తామని హెచ్చరిక



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /డిసెంబర్ 28/ అక్షరం న్యూస్ :** మహాలక్ష్మి పథకం ద్వారా బస్సులకులోడ్ పెరిగి డీజిల్ మైలేజ్ రావడం లేదని, మైలేజ్ రావడంలేదనే పేరుతో చెల్లించాల్సిన అద్దె నుండి రూ.10 వేల నుండి రూ.20 వేలు కట్ చేస్తున్నారని ప్రైవేట్ బస్సుల యాజమాన్యం గగ్గోలు పెడుతుంది. ఈ మేరకు భద్రాచలం డిపో ప్రైవేట్ బస్సుల యాజమాన్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డిపో మేనేజర్ కు వినతి పత్రం సమర్పించారు. అద్దె బస్సులకు డీజిల్ మైలేజీ రాక ప్రతి నెలా బిల్లులో రూ.10 వేల నుండి రూ.20 వేల వరకు డీజిల్ మైలేజ్ రికవరీ అవుతుందని ఇప్పటికే అధికారులకు చాలా సార్లు తెలియజేశామని తెలిపారు. మహాలక్ష్మీ పథకం వల్ల బస్సులలో ప్రయాణికుల సంఖ్య విపరీతంగా పెరిగి డీజిల్ భారం అధికమవుతున్నదని, అందువలన ప్రస్తుతం ఉన్న కేఎంపీఎల్ 5.66 నుండి అన్ని రకాల బస్సులకు 4.50 గా, సిటీ బస్సులకు 4.00గా మార్చాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఆర్టీసీ బస్సు ఇన్సూరెన్సు కెపాసిటీ పల్లె వెలుగు 56, ఎక్స్ప్రెస్ 51గా ఉందని, ఇప్పుడు ఉచిత ప్రయాణం వలన ప్రయాణికుల సంఖ్య ఒక బస్సుకు 100 నుండి 120 వరకు పెరిగిందని తెలిపారు. ఇలా ఓవర్ లోడ్ తో ప్రయాణించటం వలన ఇన్సూరెన్సుకు సంబంధించి ఇబ్బందులు ఎదురవుతున్నాయని,వీటిని ఆర్టీసీ యాజమాన్యమే భరించాలని కోరారు. అలాగే గతంలో కరోనా వలన ఒక్కో బస్సుపై 5 నుండి 8 లక్షల వరకు ఖర్చు పెరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఫ్లోర్ రేటుకి అదనంగా కిలోమీటర్కు రూ. 3 లు పెంచాలని కోరారు. ట్రాఫిక్ రద్దీ పెరిగి టైర్లు పగిలి పోతున్నాయని, తక్కువ ధరకు టైర్లు సరఫరా చేయాలని కోరారు. ఈ సమస్యలకు పరిష్కారం చూపక పోతే జనవరి 5 నుండి అన్ని అద్దె బస్సులను నిలిపి వేస్తామని హెచ్చరించారు.

# సింగరేణి సంస్థ మనుగడ, కార్మికుల సంక్షేమమే లక్ష్యం

- నూతన భూగర్భ గనుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తాం
- కార్మికులు అప్పగించిన భాధ్యతను విస్మరించంబోం
- 5 షాఫ్టు మైన్ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి :ఎస్.కె.సాబీర్ పాషా



**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ డిసెంబర్.28/ అక్షరం టౌన్ న్యూస్ :** సింగరేణి సంస్థ పరిరక్షణ, మనుగడ, కార్మికుల సంక్షేమమే లక్ష్యంతో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) పని చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే. సాబీర్ పాషా స్పష్టం చేశారు. గురువారం వీకే.5 మెనులో జరిగిన పిట్ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. కార్మికుల పక్షాన ఉండి, కార్మికులు, సంస్థ కోసం పోరాడే సంఘం ఏఐటీయూసీ మాత్రమేనని కార్మికులు గుర్తించారని అన్నారు. ప్రస్తుత, గత సర్కారు సంఘాలను బుద్ధి చెప్పి సింగరేణి, కార్మికుల మనుగడను కాపాడే సంఘానికి కార్మికులు పట్టం కట్టారని, వారి నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తామని అన్నారు. నూతన భూగర్భ గనులు ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తామని, కార్మిక హక్కులను కాపాడతామని అన్నారు. ఎన్నికల సమయంలో కార్మికుల ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయిస్తామని అన్నారు. బొగ్గు బావులను వేలం వేయించే విధానానికి స్వస్తి పలికే విధంగా పాలకులపై వత్తిడి తెస్తామని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తమ గుర్తింపు సంఘానికి సహకరించాలని అందించాలని కోరారు. ఏఐటీయూసీని గుర్తింపు సంఘంగా గెలిపించిన కార్మికవర్గానికి అయన కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా గెలుపొందడంపై సంబురాలు చేశారు. శేషగిరిభవన్ ఆవరణలో బాణాసంచా కాల్చి కొత్తగూడెం హెడ్ ఆఫీస్ వరకు ప్రదర్శన నిర్వహించారు. సమావేశంలో యూనియన్ నాయకులు వట్టికొండ మల్లికార్జున్ రావు, బందెల నర్సయ్య, జె గట్టయ్య, సియాద్రి నాగేశ్వర్ రావు, ఉమాయున్, కత్తెర రాములు, భూక్యా రమేష్, సందెబోయిన శ్రీనివాస్, మురాజ్ తదితరులు పాల్గొన్నారు.


# కార్మికులు అప్పగించిన భాధ్యతను విస్మరించంబోం

- సింగరేణి సంస్థ మనుగడ, కార్మికుల సంక్షేమమే లక్ష్యం
- నూతన భూగర్భ గనుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తాం
- 5 షాఫ్టు మైన్ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి :ఎస్.కె.సాబీర్ పాషా

**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ డిసెంబర్.28/ అక్షరం టౌన్ న్యూస్ :** సింగరేణి సంస్థ పరిరక్షణ, మనుగడ, కార్మికుల సంక్షేమమే లక్ష్యంతో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) పని చేస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే. సాబీర్ పాషా స్పష్టం చేశారు. గురువారం వీకే.5 మెనులో జరిగిన పిట్ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. కార్మికుల పక్షాన ఉండి, కార్మికులు, సంస్థ కోసం పోరాడే సంఘం ఏఐటీయూసీ మాత్రమేనని కార్మికులు గుర్తించారని అన్నారు. ప్రస్తుత, గత సర్కారు సంఘాలను బుద్ధి చెప్పి సింగరేణి, కార్మికుల మనుగడను కాపాడే సంఘానికి కార్మికులు పట్టం కట్టారని, వారి నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తామని అన్నారు. నూతన భూగర్భ గనులు ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తామని, కార్మిక హక్కులను కాపాడతామని అన్నారు. ఎన్నికల సమయంలో కార్మికుల ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయిస్తామని అన్నారు. బొగ్గు బావులను వేలం వేయించే విధానానికి స్వస్తి పలికే విధంగా పాలకులపై వత్తిడి తెస్తామని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తమ గుర్తింపు సంఘానికి సహకరించాలని అందించాలని కోరారు. ఏఐటీయూసీని గుర్తింపు సంఘంగా గెలిపించిన కార్మికవర్గానికి అయన కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా గెలుపొందడంపై సంబురాలు చేశారు. శేషగిరిభవన్ ఆవరణలో బాణాసంచా కాల్చి కొత్తగూడెం హెడ్ ఆఫీస్ వరకు ప్రదర్శన నిర్వహించారు. సమావేశంలో యూనియన్ నాయకులు వట్టికొండ మల్లికార్జున్ రావు, బందెల నర్సయ్య, జె గట్టయ్య, సియాద్రి నాగేశ్వర్ రావు, ఉమాయున్, కత్తెర రాములు, భూక్యా రమేష్, సందెబోయిన శ్రీనివాస్, మురాజ్ తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు..





**హనుమకొండ జిల్లా / చౌరస్తా సెంటర్/ అక్షరం న్యూస్ :**హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు %ఛ% హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే.నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ.ఒక సుదీర్ఘ చరిత్ర కలిగిన పార్టీ. డిసెంబర్ 28, 1885వ సంవత్సరంలో ఆవిర్భవించిన భారత జాతీయ కాంగ్రెస్. 1885 డిసెంబర్ 28 న అఖిల భారత కాంగ్రెస్ పార్టీని మాజీ బ్రిటీష్ అధికారి ఏ.ఓ హ్యూమ్ స్థాపించారు.రాజీవ్ గాంధీ హత్య తరువాత, నెహ్రూ-గాంధీ కుటుంబం కాంగ్రెస్ కు దూరమయ్యింది. ఆ సమయంలో పార్టీకి కీర్తి ప్రతిష్టలు దెబ్బతిన్నాయి. దేశంలో ప్రాంతీయ పార్టీల హవా కొనసాగడం జరిగింది. దేశ వ్యాప్తంగా ఎంతోమంది గొప్ప నాయకులను తయారు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి బడుగుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచినా పార్టీ కాంగ్రెస్ పార్టీ,దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల త్యాగాలను ఈ దేశ ప్రజలు ఎప్పుడు మరువరు అన్నాడు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక పార్టీ నాలుగున్నర కోట్ల మంది తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షను నెరవేర్చిన పార్టీ కాంగ్రెస్ అన్నాడు.దేశ ప్రజలు ఉన్నంత కాలం కాంగ్రెస్ పార్టీ మనుగడ ఉంటుంది.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ %ఛ% వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దొమ్మాటి సాంబయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ హమ్మద్ అజీజ్ ఖాన్, కార్పోరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, పోతుల శ్రీమాన్, మాజీ కార్పోరేటర్లు నసీం జాహన్, టిపిసిసి కార్యదర్శి బిన్నీ లక్ష్మన్, టిపిసిసి ఒబిసి డిపార్టుమెంటు కార్యదర్శి పులి రాజు,జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీఉల్లా బేగ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, బొమ్మతి విక్రం, మైనారిటీ నాయకులూ రహీమున్నిసా బేగం ఏం.వి. రాజు, బంక సంపత్, నాయిని లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు




**హనుమకొండ జిల్లా/ నక్కలగుట్ట / అక్షరం న్యూస్:**సినియర్ సిటిజన్ ఫోరం హన్మకొండ ఆధ్వర్యంలో హన్మకొండ నక్కలగుట్టలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రమౌళి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సీనియర్ సిటిజన్స్ ఆక్ట్, ట్రిబ్యునల్ బెంచ్ గురించి అవగాహన కల్పించడం జరిగింది, అనంతరం 2023 వీడ్కోలు 2024 స్వాగతం గా ఆనందంగా కేక్ ను కట్ చేసి సీనియర్ సిటిజన్స్ సరదాగా పాటలు పాడి వినిపించారు, ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ కి వరం ట్రిబ్యునల్ బెంచ్ అన్నారు, సీనియర్ సిటిజన్స్ కి ఏ సమస్యలు వచ్చినా ట్రిబ్యునల్ బెంచ్ కి ఫిర్యాదు చేయాలన్నారు, ట్రిబ్యునల్ బెంచ్ పట్ల ఇంకా ప్రజల్లో సరి అయిన అవగాహన లేదని గ్రామ స్థాయి నుండి నగర స్థాయి వరకు ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు, వృద్ధాప్యము ఎవరికి శాపంగా మారకూడదని అన్నారు, తమకు ఏ చట్టాలు ఉన్నాయి అని తెలిసికొని తమ హక్కులు వినియోగించుకోవాలని, సీనియర్ సిటిజన్స్ చట్టం పై డాక్టర్ అనితా రెడ్డి అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి, డాక్టర్ చంద్రమౌళి, దేవాచారి, ప్రొఫెసర్ విజయలక్ష్మి, సిరాజుద్దీన్, సరళ, గోపాల్ రావు, పి.వి.శ్రీనివాస రావు, సుభాష్ చంద్రబోస్ ,,ఫోరం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 28/ అక్షరం న్యూస్ :** ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మరియు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. గురువారం నాడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమం ను భద్రాచలం గ్రామంలోని పంచాయతీలో జరిగిన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలనను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు ప్రతి గడపకు సంక్షేమాన్ని అందించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వం ప్రజల వద్దకే వెళ్లి ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి 6 గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీ ప్రతి వార్డులలో ప్రజాపాలన సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి ,రైతు భరోసా , చేయూత ,గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇల్లు ,మొదలగు పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. దరఖాస్తులు ఉచితంగా ప్రజలకు ఇస్తున్నామని ఒక రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని చెప్పారు. దరఖాస్తులు జిరాక్స్ థియేటర్కు నామమాత్రపు ధర తీసుకోవాలని చెప్పారు. ఎక్కువ వసూలు చేస్తే కఠిన చర్యలతో పాటు పోలీస్ కేసు నమోదు సెంటర్ మూసివేస్తామని అన్నారు. దరఖాస్తులు పూర్తి చేయుటకు అన్ని కేంద్రాల్లో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసినట్లు అన్నారు. ప్రజలు దళారులను నమ్మొద్దని ఎవరైనా ప్రజలను తప్పుదోవ పట్టిస్తే పోలీస్ కేసులు నమోదు చేస్తామని సలహాలు సూచనలు కొరకు ప్రజాపాలన కేంద్రాల అధికారులను ప్రజలు సంప్రదించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏవో అనిల్ కుమార్ ,డి
ఆర్ డి ఏ సి సి సీతారాములు, ఆర్ ఐ నరసింహారావు ,అంగన్వాడి టీచర్లు డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 28/అక్షరం న్యూస్:** కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక లక్ష్మీ నగర్లోని రీగల్ షూమార్ట్ వద్ద కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ముఖ్య అతిథి గా హాజరైన అనంతరం కార్పోరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్ తో జెండా ఆవిష్కరణ చేశారు. ఆ తర్వాత రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు అభిమానులకు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలనీ,పేద బడుగు బలహీన వర్గాలలో సంక్షేమ ధ్యేయంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన తెలంగాణ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఇలాంటి ప్రముఖమైన రోజున కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభయహస్తం గ్యారంటీ పథకాలకు దరఖాస్తులను తీసుకోవడం జరుగుతున్నదని, ఇటువంటి సదవకాశాన్ని అర్హులైన ప్రతీ పేద కుటుంబాలు వినియోగించుకోవాలని,కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజల్లో తీసుకువెళ్ళడానికి ప్రతీ ఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్నారు.అదేవిధంగా నిన్న జరిగిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో విజయం సాధించిన సిపిఐ అనుబంధ సంఘమైన ఏ.ఐ టీ.యు.సీ నాయకులకు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేయడంతోపాటు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘమైన ఆదరించి ఓట్లు వేసిన కార్మిక సోదరులందరికీ పేరుపేరునా శిరస్సు వంచి నమస్సులు తెలియజేస్తున్నానని,రానున్న రోజుల్లో సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం ఏఐటీయూసీ నాయకత్వానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని,కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ నా లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాల్వ లింగ స్వామి,నాయకులు గట్ల రమేష్,కార్పొరేటర్ ఎండీ ముస్తఫా,నాయకులు చుక్కల శ్రీనివాస్,దాసరి సాంబమూర్తి,ధూళికట్ట సతీష్ కళ్యాణి సింహాచలం,బొమ్మక రాజేష్,గడ్డం శేఖర్, ఫజల్,ఈదునూరి హరి ప్రసాద్,అప్పసి శ్రీనివాస్, పంజా శ్రీనివాస్,అఖిలేష్, మల్లయ్య గౌడ్,సాజీద్,లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# వివాహ వార్షికోత్సవ రోజున దంపతుల నేత్ర అవయవ దానంకు అంగీకారం

- **ఆదర్శ దంపతులకు అభినందనలు**
- **అభినందన పత్రాన్ని అందజేసిన సదాశయ ఫౌండేషన్**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 28/అక్షరం న్యూస్:** పెద్దపెల్లి జిల్లా 8 ఇంక్లైన్ కాలనీ టిటు 662లోనివసించే చిట్టంపల్లి రాజమల్లు అనురాధలు తమ 37వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా మరణానంతరం నేత్ర అవయవ దానం చేస్తానని అంగీకారం ప్రకటించారు. తల్లిదండ్రులు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించిన వారి కుమారులు సునీల్ -నిహారిక కుమార్తెలు వేల్పుల సింధు-విజయ్ రంగం నదియా -పూజితులను పలువురు అభినందించారు పలువురికి స్ఫూర్తిగా నిలిచిన ఈ దంపతుల ను సాయంత్రం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభినందించి,వారికి అభినందన పత్రాన్ని ఎస్ఎంఎస్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నూక రమేష్ చేతుల మీదుగా మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా దంపతుల ఆదర్శ నిర్ణయాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్ లింగమూర్తి, సభ్యులు వెల్డి కవిత,రాజ మహేందర్ రెడ్డి,నూతి సురేష్,కిష్టయ్య,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యారెంటీ పథకాలను విజయవంతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం





- **ఎంపీపీ మేకల వరలక్ష్మి**

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), డిసెంబరు 28:** కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను విజయవంతంగా అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపిపి మేకల వరలక్ష్మి అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని నిడిగొండ, కంచనపల్లి గ్రామాలతో పాటు మండల కేంద్రంలో ఆరు గ్యారెంటీ పథకాలకు సంబందించిన దరఖాస్తులను స్వీకరించే కార్యక్రమాన్ని ఎం పిపి మేకల వరలక్ష్మి గురువారం ప్రారంభించారు. సందర్భంగా ఎంపీపీ మేకల వరలక్ష్మి మాట్లాడుతూ గ్యారెంటీ పథకాలను విజయవంతంగా అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు, అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు కార్యక్రమంలో జడ్పీటీసీ బొల్లం అజయ్ మణికంఠ. తహసీల్దార్ పి.య గేందర్, ఎంపిడివో ఎండి.హషీం, ఎంపివో వెంకటేశ్వర్లు, ఎవో శ్రీనివాస రెడ్డి, ఎంపిటీసీలు పేర్నె ఉషరవి, కవిత, సర్పంచ్ బి ద్రు లక్ష్మి, అబ్బాస్, శివాజీ, రంగోజు ఈశ్వరయ్య, యాద రాములు తదితరులుపాల్గొన్నారు.

**రఘునాథపల్లి మండలంలో 925 దరఖాస్తులు..**

మండల కేంద్రంతో పాటు కంచనపల్లి నిడిగొండ గ్రామాల్లో గురువారం ప్రారంభమైన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు ఆరు గ్యారెంటీ పథకాలకు సంబంధించిన 925 దరఖాస్తులు వచ్చాయి రఘునాథపల్లి మండల కేంద్రంలో 1971 కుటుంబాల గాను 336 దరఖాస్తులు ని డిగొండ లో 756 కుటుంబాల కాను 219దరఖాస్తులు, కంచనపల్లి1126 కుటుంబాలకు 370 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో మహ్మద్ అసీం తెలిపారు.

## ప్రయివేటు ఆసుపత్రులను తనిఖీ చేసిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులు



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.28/ అక్షరం టౌన్ న్యూస్:** అర్హత కలిగిన వారు మాత్రమే వైద్యం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డిప్యూటీ డెమో. ఎండి .ఫైజ్ మెహిఉద్దీన్ హెచ్చరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జె.వి.ఎల్ శిరీష ఆదేశాల మేరకు డిప్యూటీ డెమో ఎం. డి.ఫైజ్ మోహిఉద్దీన్ గురువారం కొత్తగూడెం పట్టణంలోని పలు ప్రయివేటు ఆసుపత్రులను తనిఖీలు నిర్వహించి అక్కడి రికార్డును పరిశీలించారు. ఈ తనిఖీలో డిప్యూటీ డెమో నాగలక్ష్మి, హెల్త్ ఎడ్యుకేటర్ బేబీ, పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

- కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి, కేక్ కట్ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**భద్రాద్రి జిల్లా /చుంచుపల్లి/ డిసెంబర్.28/ అక్షరం న్యూస్:** చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ లోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసి కేక్ కట్ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు. దేశ రాజకీయా చరిత్రలో ఎన్నో పార్టీలు ఆవిర్భవించిన కొన్ని సంవత్సరాల తర్వాత వాటి మనుగడ లేక అంతరించిపోయినవి. కానీ నాటి నుండి ఈరోజు వరకు కూడా కోట్లాదిమంది ఆదరాభిమానాలు చురగొంటున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేదల బడుగు బలహీనవర్గాల ప్రజల కోసం కృషి చేస్తున్నటువంటి పార్టీ దేశంలో ఎంతోమంది రాజకీయ నాయకులను తయారు చేసినటువంటి పార్టీ ప్రజలకు ఎటువంటి సమస్యలున్న ధైర్యంగా ముందు నిలబడి ప్రజల గొంతుకగా మాట్లాడే పార్టీ కాంగ్రెస్ అని, 50 సంవత్సరాల పాటు దేశాన్ని పరిపాలించిన ఘనత, దేశంలో ఎన్నో ఆర్థిక ఒడిదుడుకలను, సంస్యాత్మకమైన సమస్యలను పరిష్కరించుకుంటూ దేశ చరిత్రలో ఒక గొప్ప రాజకీయ పార్టీగా అవితరించిందని, కాంగ్రెస్ పార్టీకి నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు అభిమానులు కోట్ల సంఖ్యలో ఉన్నారని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు నాగేంద్ర త్రివేది, తూము చౌదరి, అల్ల మురళి, చిన్ని, సుందర్లాల్ కోరి, శివ, వెంకట్ రెడ్డి, నాగిరెడ్డి, లక్ష్మణ అగర్వాల్, ముప్పారపు సోమిరెడ్డి, ఎండి రజాక్, ప్రభాకర్, భాస్కర్, విజయేందర్, కనకరాజు, గోరెమియా, వెంకటేష్.పాల్గొన్నారు.

## కార్మికులు ఇచ్చిన మెజారిటీతో మరింత బలంగా పోరాటాలు చేస్తాం

- సిఐటియు నాయకులు ఎస్.వెంకటస్వామి,అల్లి రాజేందర్





**మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,డిసెంబరు28, (అక్షరం న్యూస్):** సింగరేణి ప్రభుత్వ బొగ్గు సంస్థలో ఈనెల 27న జరిగిన కార్మికుల గుర్తింపు సంఘం ఎన్నికలలో సిఐటియుకు భారీమెజారిటీ రావడానికి కష్టపడిన మందమర్రి ఏరియా బ్రాంచ్ నాయకులు,కార్యకర్తలు,కార్మికులకు విప్లవ అభినందనాలు తెలియజేస్తున్నట్లు ఆ కార్మిక సంఘం మందమర్రి ఏరియా బ్రాంచి అధ్యక్షులు ఎస్.వెంకటస్వామి,కార్యదర్శి అల్లిరాజేందర్ లు తెలిపారు.ఆ క్రమంలో చూస్తే..మందమర్రి ఏరియాలో ప్రాతినిధ్య సంఘంగా సిఐటియుకు ఓట్లు వేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యంగా కార్మికుల గుర్తింపు సంఘంగా ఎన్నికైన ఏఐటియుసి ఆ ఎన్నికల మెనీపేస్టులొ ఇచ్చిన హామీలను తప్పనిసరిగా అమలు చేసి కార్మికుల మన్ననలు పొందాలని తెలిపారు.ఈ దఫా జరిగిన ఎన్నికలలో డబ్బు,మద్యం,బిర్యాని వంటి ప్రలోభాలకు సైతం లొంగకుండా సిఐటియును నమ్మి ఓట్లు వేసినందుకు సింగరేణి కార్మిక సోదరులకు ధన్యవాదాలు ప్రకటించారు.ఆ కార్మిక సంఘం నిజాయితీగా చేస్తున్నా పోరాటాలను గమనించిన కార్మిక వర్గం గతంలో కన్నా ఎక్కువ మెజారిటీని ఇచ్చి సిఐటియు వెన్నంటి ఉన్న ఏరియా కార్మికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఇప్పటికైనా గతంలో మాదిరి తూతూ.. మంత్రంగా సేఫ్టీ మైన్స్ కమిటీలను నిర్వహించకుండా,ఏరియాలో క్వార్టర్ల సమస్య గనులకు వెళ్లే రోడ్డు మార్గాలు ఇంటికిరాయి ఇతర సమస్యలే కాకుండా కార్మిక వాడల్లోని మంచినీరు పారిశుద్ధ్య సమస్యలపై యాజమాన్యంతో స్ట్రక్చరల్ మీటింగ్ లను సక్రమంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఆ కార్మిక సమస్యలను పరిష్కరించలేనిపక్షంలో ఇచ్చిన హామీల అమలుకై మిగిలిన కార్మిక సంఘాలను సైతం కలుపుకొని పోరాటలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.గతంలో కన్నా ఎక్కువగా కార్మిక వర్గంను అట్టి పెట్టుకొని కార్మిక సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి గెలిచిన సంఘంపై ఒత్తిడి పెంచి అమలు చేసే విధంగా పోరాడుతామని,కార్మికులు ఇచ్చిన మెజార్టీనే వాళ్లయొక్క కార్మిక సంఘంకు మరింత బలాన్ని చేకూరుస్తుందని అందరు కలిసి ఒకబాధ్యతగా కష్టపడి పని చేస్తూ సింగరేణి సంస్థను కాపాడుకుంటూ ఉన్న హక్కులను కాపాడుకోవాలని కోరారు.

# సర్పంచ్ ఎన్నికలపై మాజీ సర్పంచ్‌ల ఫోకస్

- **వీరితో పాటు పోటీలో ఆసక్తి కనబరుస్తున్న యువత**

**రాజన్న సిరిసిల్ల/ముస్తా బాద్/డిసెంబర్-28(అక్షరం న్యూస్):** శాసనసభ ఎన్నికల సమరం ముగిసింది. స్థానిక సంస్థల పోరుకు త్వరలోనే తెర లేవనున్నది. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికల బరిలోకి దిగేందుకు యువత ఉత్సాహం చూపుతున్నది. సర్పంచ్ పీఠాన్ని అధిష్టించేందుకు ఇప్పటినుంచే రంగం చేసుకుంటున్నది. ఈసారి జరిగే జీపీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు చాలా మంది యువకులు ఆసక్తిగా ఉన్నారు. దీంతో వచ్చే ఎన్నికల్లో సగానికంటే ఎక్కువ స్థానాల్లో యువ నాయకత్వమే బరిలోకి దిగే అవకాశం కనిపిస్తున్నది. వచ్చే జనవరి 31తో ప్రస్తుత పాలకవర్గాల గడువు ముగియనున్నది.వారుకుడా కొన్ని చోట్ల పోటీలో ఉంటున్నారు. వీరితో పాటు గతంలో సర్పంచ్ లాగా పనిచేసిన వారు బరిలో నిలువబోతున్నారు.గడువు ఆలోపు ప్రభుత్వం ఎన్నికలు నిర్వహిస్తుందా.. లేక లోక్‌సభ ఎన్నికల తర్వాత 'స్థానిక' సమరానికి సై అంటుందా? అన్న దానిపై ఆసక్తి నెలకొన్నది. మరోవైపు, రిజర్వేషన్ల ఖరారుపైనా ఆశావహుల్లో అంతులేని ఉత్కంఠ కనిపిస్తున్నది.

**యువత ఉత్సాహం..**

రాజకీయాలంటే పెద్దగా ఆసక్తి చూపని యువత ధోరణిలో ప్రస్తుతం మార్పు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నది. రాజకీయాల్లోకి రావడానికి మక్కువ చూపుతున్నది. అందుకు పంచాయతీ ఎన్నికలను అవకాశంగా మలుచుకోవాలని ఎంతో మంది యువకులు భావిస్తున్నారు. అటు రాజకీయ హోదాను అనుభవించేందుకు, అదే సమయంలో ఇటు ప్రజా సేవ చేయొచ్చన్న ఆలోచనతో చాలా మంది యువ నేతలు పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్నారు. ఊరిలో అధికారం చెలాయించవచ్చనే భావనతో ఎంతో మంది సర్పంచ్ పీఠంపై కన్నేశారు. దీంతో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువకులదే హవా స్పష్టంగా కనిపించే అవకాశముంది

**ఒక వైపుఆసక్తి..మరో వైపు ఆందోళన**

పోటీకి ఆసక్తి చూపుతున్న యువకులు ఇప్పటికే కదనరంగంలోకి దూకేశారు. నిత్యం జనంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించారు. ప్రజల్లో గుర్తింపు పొందేందుకు శతవిధాలుగా ప్రయత్నిస్తున్నారు. మరోవైపు, పల్లెల్లోని సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు, ఓటర్లను ప్రభావితం చేసే నేతలను కలుస్తున్నారు. కానీ, ఎక్కడా తమ మనస్సులో మాట బయట పెట్టడం లేదు. రిజర్వేషన్ తమకు అనుకూలిస్తుందో, లేదోనని ఆశావహులను ఆందోళనకు గురిచేస్తుండడమే అందుకు కారణం. రిజర్వేషన్ కలిసొస్తే అప్పుడు నేరుగా రంగంలోకి దిగాలని భావిస్తున్నారు

**ఖరారు కాని రిజర్వేషన్లు..**



స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తరుణంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై అందరిలో ఉత్కంఠ నెలకొంది. గతంలో కేసీఆర్ ప్రభుత్వం రిజర్వేషన్లను పదేండ్ల పాటు కొనసాగిస్తూ చట్టం చేసింది. అంటే ఒక గ్రా మంలో రెండు పర్యాయాలు నిర్వహిం చే సర్పంచ్ ఎన్నికలకు ఒకే రిజర్వేషన్ వర్తిస్తుందన్న మాట. కేసీఆర్ ప్రభు త్వం తీసుకొచ్చిన చట్టం ప్రకారం.. 2019 ఎన్నికల్లో నిర్ణయించిన రిజర్వేషన్లనే ఈసారి కొనసాగించాల్సి ఉం టుంది. అయితే, కొత్తగా కొలువుదీరిన ప్రభుత్వం దాన్ని కొనసాగిస్తుందా.. లేదా కొత్తగా రిజర్వేషన్లు ప్రకటిస్తుం దా? అన్నది ఆశావాహులను ఆందోళనకు గురి చేస్తున్నది. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం సీట్లు కేటాయించారు. అలాగే, సామాజిక వర్గాల వారీగా రిజర్వేషన్లు కేటాయిస్తుండడంతో యువ నాయకులు ఎటూ తేల్చులేక పోతున్నారు. పోటీకి ఆసక్తి ఉన్నా తమ మనసులోని మాటను బయట పెట్టడం లేదు. అవకాశమొస్తే మాత్రం బరిలోకి దిగి అదృష్టాన్ని పరీక్షించుకోవాలని భావిస్తున్నారు.తెలంగాణ వ్యాప్తంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవి కాలం మరో నెల రోజుల్లో ముగుస్తుంది. అయితే, ఇప్పటి వరకు పంచాయతీ ఎన్నికల విషయంలో స్పష్టత లేదు. ప్రభుత్వం మారడంతో ఈసారి ఎన్నికలు ఆలస్యమయ్యే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇప్పటి వరకు గ్రామ పంచాయతీ ఎన్నికల గురించి ఎలాంటి హడావిడి కనబడటం లేదు. అదే విధంగా గత ప్రభుత్వం రిజర్వేషన్లను పదేళ్ల వరకు పొడిగించింది. ఈ నేపథ్యంలోనే పాత పద్దతి అవలంభిస్తుందా..? లేదంటే రిజర్వేషన్లు ఏమైనా మార్పులు తెచ్చే విషయంలో క్లారిటీ లేదు.. మొత్తానికి.. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో ప్రస్తుతానికి సందిగ్ధత నెలకొంది.

**రాజన్న సిరిసిల్ల జిల్లాలో**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 12 మండలాలు ఉన్నాయి జిల్లాలోని మండలాల పరిధిలో 2005 గ్రామపంచాయతీ కు 12 అనుబంధ గ్రామాలు ఉన్నాయని ఇందులో 1000 జనాభా కంటే తక్కువగా 100 గ్రామపంచాయతీలు ఒకవై ఒకటి నుంచి ఐదు వేల వరకు 148 గ్రామపంచాయతీలు 5000 పైగా ఉన్న గ్రామపంచాయతీలు ఏడు ఉన్నాయి.

### కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే. కేఆర్ నాగరాజు




**హనుమకొండ జిల్లా/ వర్ధన్నపేట నియోజకవర్గం/ అక్షరం న్యూస్ :** వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలోని హనంకొండ రెండవ డివిజన్ గుండ్ల సింగారంలో 139వ అఖిల భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించినాడు. వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలోని 1వ డివిజన్ పలివెల్పుల గ్రామంలో అభయాసం గ్యారంటీ దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించినాడు. అనంతరం వర్ధన్నపేట ఎమ్మెమెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి వారికి అన్ని విధాలుగా ప్రజలకు సలహాలు సూచనలు ఇస్తూ దరఖాస్తులు స్వీకరించాలని అధికారులను వారు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు..

### ఘనంగా సన్విత్ జన్మదిన వేడుకలు.



శంకరపట్నం/కరీంనగర్/ డిసెంబర్ 28 **(అక్షరం న్యూస్):** శంకరపట్నం మండల కేంద్రంలో గురువారం రాత్రి బుర్ల సన్విత్ జన్మదిన వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. తోటి విద్యార్థులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు హాజరై విద్యార్థి సన్విత్ ను అభినందించారు,ఆశీర్వదించారు.

### ప్రజా పాలన కు విశేష స్పందన

- సంఖ్యలో అధికారులు దరఖాస్తుల స్వీకరణ



**శంకరపట్నం/కరీంనగర్/ డిసెంబర్ 28(అక్షరం న్యూస్) :** అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలనకు గురువారం ప్రజల నుండి విశేష స్పందన లభించింది. కేశవపట్నం,మొలంగూర్ గ్రామంలో జరిగిన ప్రజా పాలనలో లబ్ధిదారులు అధిక సంఖ్యలో దరఖాస్తులను అధికారులకు అందజేశారు. గ్రామాల్లో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ పరిశీలించారు. కిందిస్థాయి అధికారులకు అనేక సూచనలు చేశారు. అందుబాటులో ఉండి దరఖాస్తులను స్వీకరించి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో తాసిల్దార్ అనుపమ రావు,ఎంపీడీవో శ్రీవాణి పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

### ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) డిసెంబర్ 28 :** మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావం సందర్భంగా గురువారం మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి అయన కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా సంబరా లు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన సాధారణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ఇచ్చిన మాట ప్రకారం ప్రజాపాలన పేరుతో ప్రజల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అయన తెలిపారు. అదేవిదంగా రఘునాథపల్లి,కంచనపల్లి, నిడిగొండ లో నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మేకల వరలక్ష్మి , ఎంపీటీసీలు పేర్ని ఉష రవి , అల్లిబిల్లి కృష్ణ , గుగులోతు కొమురెల్లి , సర్పంచ్ ముప్పిడి శ్రీధర్ ,గాదె మహేందర్ రెడ్డి, కంసాని మధుసూదన్ రెడ్డి , నీలం యువరాజ్ , జీడికంటే రాజ్ కుమార్, మేడిపల్లి వెంకటేష్ , కదారి రవి , కదారి చిన్న నాగేష్ , రంగు రాజు, శాగ శ్రీనివాస్ , కాదునూరి యాదగిరి , గాలయ్య , మహమ్మద్ యాకూబ్ , అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకొండ జాతర టెండర్లు పూర్తి






**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 28 (అక్షరం న్యూస్):** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వీరభద్ర స్వామి కొత్తకొండ లో బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించే జాతర వేలం పాటలు పూర్తయినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి పి.కిషన్ రావు తెలిపారు. కొబ్బరికాయలు, గుమ్మడి కాయలు అమ్ముకొని హక్కు, కోర మీసాలు, పుట్నాలు పేలాలు, తలనీలాల సేకరణ, పార్కింగ్, కొబ్బరి చిప్పలు సేకరించి తదితర హక్కుల కు వేలం పాట నిర్వహించినట్లు ఈవో తెలిపారు. ఈ సంవత్సరం టెండర్ల ద్వారా రూ. 36,16,200 ల ఆదాయం సమకూరినట్లు ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ వరంగల్ డివిజన్ ఇన్స్పెక్టర్ జి. సంజీవరెడ్డి, ఆలయ ఈవో కిషన్ రావు, ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజయ్య, ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, ఆలయ సిబ్బంది సంజీవరావు, రామకృష్ణ, శ్రీధర్, బిక్షపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులలకు ఇచ్చిన వాగ్దానం నెరవేరుస్తాం





- కార్మిక వర్గం ఏఐటీయూసీపై విశ్వాసంతో గెలిపించినందుకు కృతజ్ఞతలు
- అధికార పార్టీ యూనియన్ ఐ ఎన్ టి యు సి ప్రలోభాలకు గురిచేసిన కార్మికులు ఏఐటియుసికే పట్టం కట్టారు
- ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 28/అక్షరం న్యూస్:** సింగరేణి కార్మికులు అధికార పార్టీ యూనియన్ ఐ ఎన్ టి యు సి ఎన్నో ప్రలోభాలకు గురిచేసిన భయభ్రాంతులకు ప్రయత్నించిన తిట్టుకొట్టి ఏఐటియుసి పై విశ్వాసంతో భారీ మెజారిటీతో గెలిపించి పట్టం కట్టారని కార్మిక వర్గానికి ఇచ్చిన మేనిఫెస్టోలని అంశాలను అమలు చేసి తీరుతామని ఏఐటీయుసీని గెలిపించిన కార్మిక వర్గానికి ఏఐటిసి నాయకత్వానికి కార్యకర్తలకు సమిష్టి కృషి చేసిన ప్రతి అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. ఒగురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్ల తర్వాత ఏడవసారి జరిగిన కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో కార్మికులు ఏఐటియుసి నీ గెలిపించడం కార్మిక వర్గం కు రుణపడి ఉంటామన్నారు కార్మికుల సమస్యలు డిమాండ్ల సాధన కోసం గుర్తింపు సంఘం గా ఉన్నా లేకున్నా కార్మిక పక్షాన ఎన్నో పోరాటాలు చేసి ప్రాణ త్యాగాలు చేసి ఉద్యమాలు నిర్మించిన ఏఐటియుసి సమస్యల పరిష్కారం కోసం అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఉద్యమించి సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని ఒకే తాటిపై నిలబడి యాజమాన్యంతో చర్చించి కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేరుస్తామని అన్ని కార్మిక సంఘాలను కోరారు ప్రభుత్వ యాజమాన్యం ప్రజా కార్మిక వ్యతిరేక విధాలను తిప్పికొడతామని కార్మికుల సొంతింటి కల మిషన్ భగీరథ మంచినీళ్లు ఇన్కమ్ టాక్స్ రద్దు కోసం యాజమాన్యంతో చర్చించి సాధిస్తామని అన్నారు అన్ని విధాలుగా కార్మికులు ఉద్యోగులు యువ ఉద్యోగులు యూనియన్ కార్యకర్తలు నాయకత్వం కలిసికట్టుగా పనిచేసి ఏఐటి యుసి గెలుపుకు కృషి చేసినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణిలో ప్రభుత్వ జోక్యం రాజకీయ జోక్యం వద్దంటూనే కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి గుర్తింపు సంఘమైన ఎన్నికల్లో ఐఎన్టియుసి ని గెలిపించేందుకు మద్యం మాంసం నయానో భయాలు ఇచ్చి బెదిరించేందుకు మంత్రులు ఎమ్మెల్యేలు ప్రయత్నించిన కార్మిక వర్గం సరైన రీతిలో బుద్ధి చెప్పి కార్మికపక్షంగా నిలబడ్డ ఏఐటీయుసీ కే పట్టం కట్టారని సీతారామయ్య అన్నారు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్కు మద్దతు ఇచ్చిన ఎన్నికల్లో మళ్ళీ రాజకీయ జోగ్యం ప్రభుత్వ పెత్తనం చూపెట్టాలని చూసిందని ఇప్పటికైనా ప్రభుత్వం రాజకీయ జోక్యం ఉండకూడదని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ కేంద్ర కమిటీ నాయకులు మడ్డి ఎల్లా గౌడ్,కవ్వంపల్లి స్వామి,ఆరెల్లి పోచం,రంగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ డే వేడుకల్లో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఎంపి ఆస్పిరెంట్




**హన్మకొండ జిల్లా / కాంగ్రెస్ భవన్/ అక్షరం న్యూస్ :** ఇండియన్ కాంగ్రెస్ నేషనల్ డే సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నీ కలిసిన వరంగల్ ఎంపీ ఆస్పిరెంట్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ. ఇండియన్ కాంగ్రెస్ నేషనల్ డే లో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వీట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి,నాగరాజు లకు శుభాకాంక్షలు తెలియజేశాడు. అనంతరం డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారి ఇండియన్ కాంగ్రెస్ నేషనల్ డే ని ప్రజలు సంబరాలు జరుపుకోవడం చాలా సంతోషకరమని అందుకే ఆరు గ్యారెంటీ ల పథకాలకు సంబంధించి అప్లికేషన్ల స్వీకరణ ఈరోజు నుంచి మొదలు పెట్టారని తెలంగాణ ప్రజలకి ముందు ఉన్నది అన్ని మంచి రోజులే అని రామకృష్ణ అన్నాడు. తొందరలోనే పార్లమెంట్ ఎన్నికలు ఉన్నందున ప్రజలు అందరూ కూడా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని అదేవిధంగా వరంగల్ పార్లమెంటుకి సంబంధించిన ఎంపీ ఆస్పరెంట్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తన వరంగల్ ఎంపీ బరిలో ఉన్నట్టు తెలియజేస్తూ పార్లమెంట్ కి సంబంధించిన ప్రచార రథాన్ని కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఓపెన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ కి సంబంధించిన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరుచుకోవాలి

- ఎమ్మెల్యే. రేవూరి ప్రకాష్ రెడ్డి
- రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం
- ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందించాలనే సంకల్పంతో ఉన్నాం
- దామెర మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో ప్రజా పాలన ప్రారంభోత్సవ వేడుకలు




**హన్మకొండ జిల్లా /పరకాల నియోజకవర్గం /అక్షరం న్యూస్ :** తెలంగాణలో ఉన్నది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని నిస్సహాయులకు సహాయం చేయడం ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందించాలనే సంకల్పంతో ప్రజాపాలన కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. దామెర మండలం తక్కెళ్ళపాడు గ్రామంలోని రైతు వేదికలో గురువారం నిర్వహించిన ప్రజాపాలన ప్రారంభ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రారంభించి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సందేశాన్ని చదివి వినిపించాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల హామీల అమలుకు చివరి వరుసలో ఉన్న పేదవారికి కూడా సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో ప్రజాపాలన కార్యక్రమానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని నిస్సహాయులకు సహాయం చేయడం స్వయంగా ప్రభుత్వమే అధికారులను గ్రామానికి పంపి ఇంటికి వచ్చి అర్హులైన పేదవారిని గుర్తించేందుకు సమాచారం తీసుకోవడం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరు తమ పూర్తి సమాచారం ఇచ్చి సద్వినియోగం చేసుకోవాలని కోరాడు. ప్రజా పాలన గ్రామసభల ద్వారా మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి ఇందిరమ్మ ఇల్లు, చేయూత పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియ అని కేవలం 8రోజుల ప్రక్రియ కాదని ప్రారంభం మాత్రమేనని రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధత చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నాడు. ఈ కార్యక్రమం పై ప్రతిపక్ష పార్టీల వారు ప్రజలలో అపోహలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని వందకు వంద శాతం అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించి తీరుతామని ప్రజలు కూడా ఎటువంటి అపోహలకు గురి కావద్దని అధికారులు కూడా స్పష్టమైన క్లారిటీ ఇవ్వాలని ఆయన కోరాడు. తెలంగాణ ఏర్పడిన సందర్భంలో 75 వేల కోట్ల అప్పు, 16 వేల కోట్ల మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఆరు లక్షల 70 వేల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చారని, వాస్తవ ఆర్థిక పరిస్థితిని ప్రజలకు చెప్పడానికే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం శ్వేత పత్రాన్ని ప్రజల ముందు పెట్టిందని అన్నాడు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచి ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీల అమలుతో పాటు ఇతర ప్రజా అవసరాలను తీర్చేందుకు అంచలంచలుగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషీ చేస్తుందని అర్హత కలిగిన ప్రతి ఒక్కరు తమ పూర్తి సమాచారాన్ని అధికారులకు అందించి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కోరాడు. అనంతరం పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. విద్యార్థి విద్యార్థునుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నాడు. ఈకార్యక్రమంలో అధికారులు పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు